ANDHRA BHOOMI Phone: Editorial — 74093
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

బ్యాలతులో 348 కి.మీ. వరకు	కి.మీ. 18	1-60
లంబర్రోడ్లు 250 కి.మీ. 12 కాలమ్స్	...	1-20
కంపెనీ. టెండర్లు, కోర్టు నోటీసులు కి.మీ.	...	2-40
కంపెనీ అర్థవార్షిక వ్యాపారాలు కి.మీ.	...	1-80

వివరాలకు
అడ్వర్టైటయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్రా.)

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏడంటు ద్వారా	రోజువారీ ద్వారా	విమానపు ద్వారా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	38-00	38-00	40-00
అర సంవత్సరానికి	18-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	11-00
ఒక నెలకు	2-75	—	—

సంపుటి 6 : సంచిక 232 ★ సికిందరాబాద్ 27-5-1966 శుక్రవారం ★ 4 పేజీలు: 8 పైసలు

బెంగుళూరు, పూనా ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో 20 మంది మృతి

ఇంజిన్, నాలుగు బోగీలు పట్టాలు తప్పిన సంఘటన

మద్రాస్, మే 26 (పి. టి. ఐ)

బెంగుళూరు-పూనా ఎక్స్‌ప్రెస్‌కు నేటి తెల్లవారుజామున ఖానాపూర్ - దేమూర్ మధ్య ప్రమాదం సంభవించగా 20 మంది మరణించారని, మరో 20 మంది గాయపడ్డారని ఇక్కడి దక్షిణ రైల్వే కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారానిగ బట్టి తెలుస్తున్నది.

బెల్గామ్‌కు 148కిలోమీటర్ల దూరంలో సంభవించిన ఈ ప్రమాదంలో ఇంజిన్, దాని వెనుక ఉన్న నాలుగు పెట్టెలు పట్టాలు తప్పినవి. రెండవ పెట్టెలో మూడవతరగతి సీట్లు, గార్డ్ కేబిన్ ఉన్నాయి. తక్కిన మూడు పెట్టెలు మూడవతరగతివి, పడ్డ పెట్టెలు.

గాయపడినవారిలో ఇద్దరి పరిస్థితి తీవ్రంగా ఉన్నట్టు తెలుస్తున్నది. గాయపడినవారిని దరిని చికిత్స నిమిత్తం బెల్గామ్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు.

గాయపడినవారికి వివిధ రైల్వే కేంద్రాలనుండి సహాయం పంపబడినది. వివిధ డాక్టర్లు, ప్రైవేట్ డాక్టర్లు కూడా సహాయపడ్డారు.

హుబ్లీలోని డివిజనల్ సూపరింటెండెంట్ ఇదివరకే ప్రమాదస్థలానికి చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్, చీఫ్ మెడికల్ ఆఫీసర్, ఇతర అధికారులు ప్రమాదస్థలానికి మద్రాసునుండి విమానంలో బయల్దేరారు.

లోకా. బెల్గామ్‌లమధ్య రైళ్లు పరాసరి కాకపోవలకు అవరోధం కల్పించినప్పటికీ ఈ రెండు స్టేషన్లమధ్య ప్రయాణికులను చేరవేయడానికి బస్సులను ఏర్పాటు చేశారు.

శాంతివనంలో నేడు ప్రత్యేక ఉత్సవం

న్యూఢిల్లీ, మే 26

నెహ్రూ ద్వితీయ వర్ధంత్యుత్సవ సందర్భంగా శాంతివనంలో నేడు శుక్రవారం ఉదయం 8 గంటలకు జరిగే ప్రత్యేక ఉత్సవంలో నెహ్రూకు ప్రధానాంజలి ఘటించడం జరుగుతుంది. ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్, నెహ్రూ సమాధిపై పుష్పగుచ్ఛం ఉంచి తరువాత సైనిక వందనం స్వీకరించబడుతుంది.

నదీజలాల సమస్యపై జూన్‌లో మైసూర్‌తో కేంద్ర మంత్రి చర్చలు

బెంగుళూరు, మే 26 (యు. ఎన్. ఐ)

కృష్ణా గోదావరి నదీ జలాల వివాదంపై జూన్ 8-వ తేదీన కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ కె. ఎల్. శ్రీమాలీ ఆరు అహమద్ మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్పతో చర్చలు జరుపుతారు.

ఈ విషయమై ఆయన ఇటీవలనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితో సంప్రదింపులు జరిపారు.

మైసూరు ముఖ్యమంత్రితో చర్చలు జరిపిన తర్వాత ఆయన మహారాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతారు. ఈ మూడు రాష్ట్రాలమధ్యగల ఈ నదీ జలాల వివాదాన్ని పరిష్కరించడానికి అందరికీ ఆమోదార్హమైన మార్గాన్ని రూపొందించడానికి ఆయన ప్రయత్నిస్తున్నారు.

గమనిక

విద్యుచ్ఛక్తి సరఫరా నిలిచిపోయిన కారణంగా నిన్నటి అంటే 1966 మే 26వ తేదీకల డాక్ ఎడిషన్ ప్రచురించలేక పోయాము. పాఠకులకు కలిగిన ఈ అసౌకర్యానికి ఎంతో చింతిస్తున్నాము.

జనరల్ మేనేజర్
ఆంధ్రభూమి

శ్రీశైలం ప్రాజెక్టు సిబ్బందికి ముఖ్యమంత్రి ప్రశంస

కర్నూలు, మే 26 (పి. టి. ఐ)

ఈ మాసారంభంలో అకాలంలో సంభవించిన కృష్ణానది వరదలలో శ్రీశైలం హైడెల్ ప్రాజెక్టుకు సంబంధించిన పి కోట్ల రూపాయలు విలువగల యంత్రాలు, యంత్రపరికరాలు వరదనీటిలో కొట్టుకొనిపోకుండా ప్రాజెక్టు ఇంజనీరింగు శాఖ సిబ్బంది అప్రమత్తతతో కాపాడినందుకు ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి వారిని అభినందించారు.

నిన్నటిరోజున బ్రాహ్మణ కాట్కూరులో జరిగిన బహిరంగసభలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉపన్యసిస్తూ ఈ సంగతులను గురించి ప్రస్తావించి వరదలు వస్తున్న సమాచారాన్ని తెలుసుకొని తక్షణ చికిత్సలో 80 మైళ్ల దూరం మోటారు సైకిల్ పై ప్రయాణంచేసి ఈ వార్తమళాధికారులకు ముందుగా తెలియపరచిన ఒక అధికారి కార్యదక్షతను నిర్వహణాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. వరదలు వస్తున్న వర్తమానం ముందుగా తెలియడంవల్ల జరిగిన యంత్రాలను పరికరాలను వెనక్కు తోటికి సకాలంలో మార్చడానికి వీలు కలిగింది.

రహదారి సమీపంలో గూడ్సు రైళ్లు ఢీకొని ఇద్దరి మరణం

కలకత్తా, మే 26

ఆగ్నేయ రైల్వేలోని రాజశేఖర్ పూర్-అజారా సెక్షన్‌పై హౌరాకు 277 కిలోమీటర్ల దూరంలో చాండిల్ రైల్వే స్టేషన్ సమీపంలో నిలిచియున్న ఒక గూడ్సు బండికి మరొక గూడ్సు బండి గుద్దుకొనడంవల్ల ఆ బండి డ్రైవరు అసిస్టెంట్ డ్రైవరు మరణించారు. గత శుక్రవారం 11-30 గంటలకు జరిగిందని దీని, ఈ సంఘటన నేడిక్కడ అధికారంగా ప్రకటించారు.

సైనికులతో ఘర్షణలో 15మంది మిజోలు మృతి

షిల్లాంగ్, మే 26 (పి. టి. ఐ)

బలత పట్టడానికి 86 మైళ్ళలో తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో గల బంగమన్ వద్ద శ్రీ ద్రా దళాలతో యీ నెల 16, 17 తేదీలలో జరిగిన తీవ్ర సంఘర్షణలో 15 మంది మిజో విద్రోహులు మరణించారు.

ఎక్కువ సంఖ్యలోనే మిజో విద్రోహులు గాయపడ్డారని నేడిక్కడకు అలస్యంగా అందిన అధికార నివేదికలో పేర్కొన్నారు.

మిజో విద్రోహులు మరణించినవారు 14 మంది. మొదలగు ఆయుధాలతో మన భద్రతా దళాలను చుట్టుముట్టారని. భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపాయని ఆ నివేదికలో పేర్కొన్నారు.

కాల్పులు వరుసగా రెండు రోజుల పాటు కొనసాగాయని చివరకు మిజో విద్రోహులు పారిపోయారని. మన భద్రతాదళాలలో ఎవ్వరూ మరణించలేదని కూడా ఆ నివేదికలో పేర్కొన్నారు.

బంగమళకు అదనపు దళాలను తరలించి రక్షణ చర్యలు కట్టుదిట్టంచేసారు.

ఆస్ట్రేలియా పర్యటనకు ప్రధాని అంగీకారం

అనే నెల మే 26 (రాయిటర్)

ఆస్ట్రేలియాలో [illegible] సూత్రప్రాయంగా అంగీకరించారు. [illegible] ఆయన [illegible] నెలలో ఆస్ట్రేలియా [illegible]

ప్రధానితో విమాన ప్రయాణంలో పాఠక్‌కు స్వల్పగాయాలు

న్యూఢిల్లీ, మే 26 పి టి ఐ

నిన్న ప్రధాన మంత్రితోపాటు ఆదే విమానంలో పూనాకు మండిడ్లికి ప్రయాణం చేస్తున్న కేంద్ర న్యాయ మంత్రి శ్రీ జి ఎస్. పాఠక్ మరో వ్యక్తికి పైలట్ ఆకస్మికంగా విమానాన్ని కొంత క్రిందకు దింపవలసి వచ్చినది. ప్రధానికిమాత్రంపట్టు వంటిగాయాలు తగులు తగిలినవి.

దూరి క్రిమ్మి ఉన్నందున చూపు దూరంవరకు అసలు ఏ వస్తువు విమానం దగ్గరకు వచ్చే వరకు పైలట్‌కు తెలియ లేదు.

బీహార్ తుఫానులో 24 మంది మరణం

పాట్నా, మే 26 (పిటిఐ)

బీహార్ లోని చంపారణ్ జిల్లాలో యీ నెల 10 వ తేదీన సంభవించిన తుఫానులో 24 మంది మరణించారని నేడిక్కడకు అధికారికంగా అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

స్వతంత్ర రాజ్యంగా గయానా అవతరణ

జార్జ్‌టౌన్, మే 26 (పి

ఉన్న పెద్దంచి బ్రిటిష్ గయానా వాసుల వలస పాలనలో మొత్తం మూడున్నర శతాబ్దాలు దాస్యం అనుభవించిన అనంతరం గయానా నేడు స్వతంత్ర దేశంగా అవతరించినది.

గయానాకుస్వాతంత్ర్యం లభించడంతో దక్షిణ అమెరికాలో బ్రిటిష్ వలస పాలన అంతమయినది.

బ్రిటన్‌తో గయానాకు చిరకాల సంబంధాలు కొనసాగినప్పటికీ అదేళంపై అమెరికా వలుకుబడికూడా పెరిగే అవకాశం ఉన్నది. సోషలిస్టు సంఘాను అనుసరించి పరిపాలించిన భారత జాతీయుడు డాక్టర్ చెడ్డీ జగన్ ఓడించి బర్నహామ్ ప్రధాని పదవిని చేపట్టిన కారణంగా ఆదేశాభివృద్ధికి 180 డాలర్ల మేరకు రుణసహాయం అందజేయగలనని అప్పుడే అమెరికా వాగ్దానం చేసింది. తద్వారా దక్షిణ అమెరికాలోని ఇతర దేశాలవలెనే గయానాపై కూడా ఇక అమెరికా వలుకుబడి పెరుగవలసిన అవకాశం ఉన్నది.

ప్రధాని సందేశం

న్యూఢిల్లీ: స్వాతంత్ర్య దిన సందర్భంలో గయానా ప్రధానికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సందేశం పంపారు.

కోలుదార్లకు కూడా ఎంటులమీద రుణాలు

ముఖ్యమంత్రి స్పష్టీకరణ

కర్నూలు, మే 26 పి టి ఐ

అధికోత్పత్తి సాధించడానికి రైతులకు పంటలమీద స్వల్పకాలిక రుణాలు ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం, రిజర్వు బ్యాంకు సహాయ సహకారాలతో ప్రయత్నిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఇక్కడికి 18 మైళ్ళ దూరంలోనున్న బ్రాహ్మణ కొట్కూరులో మాట్లాడుతూ అన్నారు

పంటలమీద రుణాలు రైతులకు రిజర్వుబ్యాంకుద్వారా లభిస్తాయని సహకార సంఘాలు ఇచ్చే రుణాలకు ఉన్నట్టు క్లిష్టమైన నిబంధనలన్నీ ఈ రుణాలు మంజూరుచేయడంలో ఉండవని ముఖ్యమంత్రి చెప్పారు.

సహకార సంఘాలు ఇచ్చే రుణాలు సర్వసాధారణంగా రైతులకు వ్యవసాయ పనులలోనే సకాలంలో అందడం లేదు అదుపు అని ముఖ్యమంత్రి శ్రీ రెడ్డి అన్నారు. స్వంతం పొలంచేసే రైతులకైనా కౌలుదారులకైనా అందరికీ ఈ పంటలమీద రుణాలు అభించగలవని ఆయన ప్రకటించారు

రైతుల అవసరాలను తీర్చడానికి ఈ సంవత్సరం గత సంవత్సరంకంటే అధిక పరిమాణంలో ఎరువులు, క్రిమిసంహారక మందులు సరఫరా చేయడానికి కేంద్రం అంగీకరించినదని ఆయన తెలిపారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని విద్యావంతులైన యువకులు వ్యవసాయాభివృద్ధికి పాటు పడటానికిముందుకు రావాలని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో నిరంతరం కరువుకు గురియవుతున్న గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర సహాయంతో కరువు నివారణకై ఒక శాశ్వత పథకాన్ని రూపొందించడానికి ప్రయత్నిస్తున్నదని ఆయన చెప్పారు.

అబూరు కాలాలలోని 80 గ్రామాలకు మంచినీరు సరఫరా చేయడానికి 45 లక్షల వ్యయం త్వరలో ఒక పథకాన్ని ప్రారంభించనున్నట్టు కూడా శ్రీ రెడ్డి ప్రకటించారు.

శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాలవారికి ప్రత్యామ్నాయంగా స్థలాలు చూపించడమే సరియైన నష్ట పరిహారం కాగలదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంలో ప్రభుత్వం నియమించిన కమిటీ సూచించిన సిఫార్సులను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని పరిశీలన అనంతరం నిర్వాసితుల పునరావాసం కోసం ప్రభుత్వం కాయకష్టులా కృషి చేయగలదని ఆయన హామీ యిచ్చారు.

నిరాయుధీకరణ సభకు చైనా హాజరయే సూచన

అల్ అహ్రామ్ పత్రిక ప్రకటన

కైరో, మే 26 (ఎ పి)

నిరాయుధీకరణపై ఎత్తుకాత్తుకుమిటీ జరిపే ప్రపంచ రాజ్యాల మహాసభకు హాజరు కావడానికి చైనా సుముఖత ప్రకటించ వచ్చని అల్ అహ్రామ్ పత్రిక నేడు వ్రాసింది.

ఆ మహాసభ ఎప్పుడు ఎక్కడ జరపాలనే విషయాన్ని ఇంకా నిర్ణయించని విషయం పాఠకులకు విదితమే.

ఈ పత్రిక వ్రాసిన అభిప్రాయాలకు ఆ దేశ రాయబారి తమ విదేశాంగ శాఖకు తెలిపినట్టు ఆ పత్రిక పేర్కొన్నది.

చైనా వెల్లడించిన అభిప్రాయాలు పైన అన్యంతరాల పైనా ఇతర దేశాలతో దౌత్య స్థాయిలో ఐక్య అరబ్ రిపబ్లిక్ సంప్రదింపులు ప్రారంభించగలదని కూడా ఆ పత్రిక వ్రాసింది.

సాలుకు 120 లక్షల పంటల జన్మాభా పెరుగుదల

ఆరోగ్య శాఖా మంత్రి వివరణ

అదిలాబాద్, మే 26 (రాయిటర్)

జిల్లాలోని పేదలలో జనాభా పెరుగుదల 120 లక్షల సంవత్సరానికి పెరుగుతున్నదని ఆరోగ్యశాఖా మంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ నేడిక్కడ చెప్పారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి సహాయం ఇవ్వాలని కోరుతూ యూనిసెఫ్ ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశంలో మాట్లాడిన సందర్భంలో ఆమె యీ విషయం చెప్పారు.

దేశంలో పారిశ్రామిక అభివృద్ధి కార్యక్రమాలవల్ల మరణాల సంఖ్య తగ్గినదని ఆమె అన్నారు. ఈ విధంగా జనాభా పెరిగిపోతుండడంగా ప్రజల జీవన ప్రమాణం స్థాయి పెంచడం ఎలా సాధ్యమౌతుంది. దేశంలో జనాభా పెరుగుదలను అరికట్టడానికి శాస్త్రబద్ధమైన ఆరోగ్య కార్యక్రమాలు కూడా కుటుంబ నియంత్రణ అవసరమని ఆమె అన్నారు

ప్రధాని ఓకేమీపై ఓపెట్ ప్రభృతుల నిరశన దీక్ష విరమణ

బొంబాయి, మే 26 (పి. టి. ఐ)

మైసూర్ లోని మరాఠీ ప్రాంతాలను మహారాష్ట్రలో విలీనం చేయాలని కోరుతూ గత ఆరు రోజులుగా జరుపుతున్న నిరాహార దీక్షను మహారాష్ట్ర ఏకీకరణ సమితి నాయకులు నలుగురూ నేటి రాత్రి తమ దీక్ష విరమించారు.

ప్రాంతీయ సమర యోధుడు సేనాపతి పి. యం. బాపట్ శ్రీ యశ్వంతరావ్ బి బి సేనక్ ఉండలికి కటగడే నలుగురూ ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నివాస భవనం వద్దనే నిరాహార దీక్ష జరిపారు.

పూనాలో నేటి ఉదయం ప్రధానితో తాను జరిపిన చర్చల గురించి పార్లమెంటు సభ్యుడు శ్రీ వాఢ్ పాయ్ వివరించిన అనంతరం వారు తమ దీక్ష విరమించారు

దీక్ష విరమణకు చిహ్నంగా సేనాపతి బాపట్‌కు శ్రీమతి నాయక్ "టీ" ఇవ్వగా ఆయన స్వీకరించారు.

మిగతా ముగ్గురికి ఆమె నిమ్మరసం ఇచ్చారు

మహారాష్ట్ర - మైసూర్ వివాద పరిష్కారానికి ఏకసభ్య కమిషన్ నియమించాలనే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానంపై ప్రధానిని శ్రీ వాఢ్ పాయ్ కొన్ని స్పష్టీకరణలు కోరారు.

అస్పష్టీకరణలను తెలుసుకున్న మీదటే తాము దీక్ష విరమణకు నిర్ణయించుకొన్నట్టు శ్రీ బాపట్ ప్రభృతులు చెప్పారు

ఒక నెల రోజులలోగానే ఆ కమిషన్ పత్రాలను యత్నిస్తానని నిరాహారదీక్షా ప్రేరకులు ప్రజల అభిప్రాయలనే కమిషన్ పరిశీలించాలాలుగా నిర్ణయిస్తామని. మొత్తం వివాదం ఒక సంవత్సరంలోగా పరిష్కారం కాగలదని శ్రీ వాఢ్ పాయ్‌కు ప్రధాని హామీ ఇచ్చారు.

ప్రతిపక్షాలతో ప్రధాని చర్చలు

పూనా, మే 26 యు. ఎన్. ఐ. పి. టి ఐ)

మహారాష్ట్ర - మైసూర్ సరిహద్దు వివాదంపై ఆందోళనను విరమించవేయడానికి ప్రధాని ఇందిరాగాంధీ నేటి ఉదయం ఇక్కడ ప్రతిపక్ష నాయకులతో 45 నిమిషాలపాటు జరిపిన చర్చలు ఫలించలేదు.

"ఈ సమస్యను విశాల దృక్పథంతో త్వరలో పరిష్కరించాలని నేను కూడా విట్టుదలతో కలిగి ఉన్నానని మీకు తెలుసు. ఏ సమస్యను తీసుకున్నా దాన్ని పరిష్కరించకుండా వదలలేదనే విషయం మీకు తెలిసిన విషయమే. అందుచేత గతంలో ఈ విషయాన్ని అలా ఉంచిపెట్టి అన్యాయం చేశారని అనడంవల్ల లాభం లేదు గతంలో జరిగినదానికి కూడా బాధ్యత నేనేలేదు" అని ఆమె ప్రతిపక్ష నాయకులతో తమ చర్చలలో అన్నారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషి నాయకత్వంలో ప్రధానిని కలుసుకొన్న ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వాన్ని జరగాలంటూ పెట్టడం తమ ఆందోళన లక్ష్యం కాదని హామీఇచ్చారు. సమస్య చిరకాలంగా అపరిష్కృతంగా ఉండిపోవడం, ప్రజాపరిపాలన వైఫల్యం కారణం చెప్పి జాయిదా చేయడం జరుగుతున్నదని అందుచేత త్వరలో ఇది పరిష్కారమవుతుందన్న నమ్మకం ప్రజలకు కుదరడంలేదని అన్నారు.

ఈసందర్భంలోనే ఆమె కూడా సమస్యను చేపట్టినా దాన్ని పరిష్కరించకుండా వదలలేదని అన్నారు.

ఈ సమావేశంలో శ్రీ జోషి శ్రీ యశ్వంతరావ్ వాఢ్ పాయ్ పి వి మాండ్లిక్ వి డి. శిల్లెదార్, జాగాలియత్కర్, ఉద్ధవరావుపాటిల్, బాలాజీ దేశాయ్ పాల్గొన్నారు.

చర్చల మధ్య ప్రధానికి ప్రతిపక్షాల నాయకులకు ఒక సందర్భంలో తీవ్ర వాదోపవాదాలు జరిగాయి పరిష్కారం కోసం కొంత కాలంవేచిచూడాలని అయ్యవయగా పరిహారం ప్రాంతాలకు పోయి ప్రజలకు సత్యదృశ్యాలను అయి తమ నాయకులతో ప్రదర్శనలు వగైరా జరుపుతూ ఇబ్బందులు కల్పిస్తున్నారని ప్రధాని అన్నమాట ప్రతిపక్ష నాయకులు అగ్రహావేశాలకు లోనైనది శ్రీ వాఢ్ పాయ్ పరిష్కారం ఎక్కువ కాలంలోపే తప్పదా అని ప్రశ్నించారు.

మైసూరు అసెంబ్లీకి 3 కాంగ్రెస్ శాసన సభ్యుల రాజీనామా

సరిహద్దు వివాదానికి అధికాన వర్గ నిర్ణయంపట్ల నిరసన

బెల్గాం, మే 26 (యు. ఎన్ ఐ)

మైసూరు మహారాష్ట్ర సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికి ఏకసభ్య కమిషన్ నియమించాలని ఆలిండియా కాంగ్రెస్ అధిష్ఠానవర్గం తీసుకొన్న నిర్ణయంపట్ల నిరసనగా బెల్గాం జిల్లాకు చెందిన ముగ్గురు శాసనసభ్యులు మైసూరు శాసన సభా సభ్యత్వానికి తమ రాజీనామాలను నిన్నటి రాత్రి డి.పి.సి అధ్యక్షునకు సమర్పించినట్టు తెలుస్తున్నది.

నిన్నటి రాత్రి జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో రాజీనామా పత్రాలు సమర్పించారు

నర్గుంద నియోజకవర్గ కమిటీ నిర్ణయాన్ని మార్పు చేయించడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనోద్యమం ప్రారంభించాలని ఈ సమావేశంలో మైసూరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సైగాన్‌లో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు

సైగాన్, మే 26 (రాయిటర్)

దక్షిణ వియత్నామ్ సైనిక ప్రభుత్వం తిరుగుబాటు వర్గాలమధ్యనెలకొనేటానికి ఎంత కఠినమైన చర్యలు తీసుకుంటున్నదో దేశంలో సైనిక ప్రభుత్వంపట్ల వ్యతిరేకతఅంతకు రెట్టింపుగా హెచ్చుతున్నది

సైగాన్‌లో నేడు జరుగవలసిన ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనను నిషేధ గొట్టడానికై పోలీసులు అనేకచోట్లు బారికేడ్లు ఏర్పాటుచేశారు. బారికేడ్ పట్టణంలో సైనిక ప్రభుత్వం ఆదివారం చర్చలకు పిలుపునిచ్చిన తర్వాత ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీచేసి ప్రదర్శనలు నిర్వహించడం నిషేధించినట్టు ప్రకటించారు.

ప్రదర్శనను నిషేధించడానికి కాంగ్రెస్ అధిష్ఠానవర్గం తీసుకొన్న నిర్ణయంపట్ల నిరసనగా బెల్గాం జిల్లాకు చెందిన ముగ్గురు కాంగ్రెస్ శాసనసభ్యులు మైసూరు శాసన సభా సభ్యత్వానికి తమ రాజీనామాలను నిన్నటి రాత్రి డి.పి.సి అధ్యక్షునకు సమర్పించినట్టు తెలుస్తున్నది.

నిన్నటి రాత్రి జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో రాజీనామా పత్రాలు సమర్పించారు

నర్గుంద నియోజకవర్గ కమిటీ నిర్ణయాన్ని మార్పు చేయించడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనోద్యమం ప్రారంభించాలని ఈ సమావేశంలో మైసూరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఉన్నతాధికార సంఘం ఏర్పాటు

షిల్లాంగ్, మే 26 (యు.ఎన్.ఐ)

మిజో కొండలకు సంబంధించిన అన్ని అంశాలపైన తొందరగా చర్యలు తీసుకోవడానికై అస్సామ్ ప్రభుత్వం ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించినది.

అస్సామ్ ప్రభుత్వపు అదనపు చీఫ్ సెక్రటరీ యీ సంఘానికి చైర్మన్‌గా వ్యవహరిస్తారు.

మిజో కొండ ప్రాంతం అవసరాలు, రక్షణ ఏర్పాట్లు, శాంతి భద్రతలు, పరిపాలన పరిస్థితినిగూర్చి యీ సంఘం ప్రతి రోజు సమీక్షించి తక్షణ చర్యలు గైకొంటుంది. ఈ సంఘం తొలి సమావేశం నేడు జరిగినది.

కేంద్ర ఉద్యోగుల కరువుభత్యంపై జూన్ 2న చర్చలు

న్యూఢిల్లీ, మే 26 (పి.టి.ఐ)

కరువుభత్యం హెచ్చించాలనే తమ అభ్యర్థనపై కేంద్ర ప్రభుత్వోద్యోగుల ఆలిండియా సమాఖ్య సంఘాల ప్రతినిధులు నేడు ఆర్థిక మంత్రిత్వశాఖలోని వ్యయవిభాగపు కార్యదర్శి శ్రీ టి. పి. సింగ్‌తో చర్చలు జరిపారు.

ఎంత మేరకు జీవనవ్యయం పెరిగినదో అంతమేరకు కరువుభత్యం హెచ్చించాలని ముఖ్యంగా సమాఖ్యాన్ని స్వల్పకాలం నిలుపుదలచేయవలసిందిగా కోరుతూ ప్రతినిధులు చేసిన సూచనలను తిరస్కరించారు.

ప్రజలు, అర్థశాస్త్రవేత్తలతోసహా అన్ని వర్గాలు, దృష్టిలో పెట్టుకొనే ఆ పథకమైన అభ్యర్థనలేయాలని శ్రీ సింగ్ అన్నట్టు [illegible]

[illegible] ఉద్యోగుల సమావేశంలో వారిని ఇరువర్గాల వాదు అంగీకరించారు.

ఆ సమావేశంలో సర్వప్రథమైన ప్రతివాదనలు రూపొందవచ్చు.

ఉత్తర ప్రదేశ్‌లో నేడు ఉద్యోగుల సమ్మె

లక్నో, మే 26 (యు.ఎన్.ఐ)

కరువుభత్యం హెచ్చించాలని, ఉద్యోగుల తగ్గింపు ప్రతిపాదనను విరమించాలని కోరుతూ నేడు హడావుడి సెలవు దరఖాస్తులు చెట్టి తమ నిరసన ప్రదర్శనలాన్ని నిర్వహించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వోద్యోగులు పూనుకున్నారు.

తారాసింగ్ వేర్పాటు ధోరణి కారని స్థితి

అంబాలా, మే 26 పిటిఐ

వేర్పాటు వాక్కులతో శిక్కులకు మెజారిటీకల రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలనే తమ విజ్ఞప్తిని అకాలి నాయకుడు మాస్టర్ తారాసింగ్ మరోసారి ప్రకటించారు.

కేంద్ర హోంమంత్రి శ్రీ నందా ఇటీవలచేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ "వెర్రిరింపులకు తలఒగ్గ" బోమని తారాసింగ్ అన్నారు.

యుగాండా రాజు అరెస్టు: రాజ భవనం ప్రభుత్వ సేనలవశం

ఇంఫాల్, మే 26 (ఎ. ఎఫ్. పి)

ప్రతిఘటన కేంద్రాలను, ఉగాండా పోలీసులు నిర్మూలిస్తుండగా యుగాండా రాజ భవనంలోని, దాని పరిసరాలలోనూ నేటి ఉదయం కూడా కాల్పులు కొనసాగాయి.

రాత్రి సమయంలో కాల్పులు పూర్తిగా నిలిచి పోయాయి.

ఇది ఇలా ఉండగా అలాంటి సర్వేశ్వర్ ముటెసాను అరెస్టు చేసారు

రాజ భవనాన్ని ప్రస్తుతం పరిచుకొన్నట్టు ప్రభుత్వం ప్రకటించింది ఆ భవనంలో పెద్ద మొత్తంలో ఆయుధాలు కనిపించాయని ఉగాండా నుండి విడివడిన దానికి కారణం యత్నిస్తున్నారనడానికి అదే నిదర్శనమని ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొన్నది.

వాల్కాట్ కేసు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ కోర్టుకు బదిలీ

మద్రాసు, మే 26 (పిటిఐ)

డానియల్ వాల్కాట్ కేసును హత్యమరి నిర్దేశించిన మేజిస్ట్రేట్ కోర్టునుండి మద్రాసు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ కోరుకు బదిలీ చేస్తూ మద్రాసు హైకోర్టు ఫుల్ బెంచ్ న్యాయమూర్తి పి రామస్వామి నిన్న ఉత్తర్వు చేశారు పరిశీలనకు ఒక్కో ఎలాగో పై ఈ బదిలీ జరగవలసి ఉన్నదని.

పంచాంగం

శుక్రవారం మే 27

స్వస్తిశ్రీ శార్వరీనామ సంవత్సర శోభకృత్ నామ సంవత్సర జ్యేష్ఠ శుక్ల అష్టమి రాత్రి గం 1-11 నిముల వరకు తదుపరి నవమి మఖ పాయు:త్రం గం. 4 11 నిముల వరకు తర్వాత పుబ్బ వర్జ్య రాత్రి గం 11-41 నిముల నుండి గం 1-11 వరకు

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము ఉదయము కొత్త వ్యాపారములను ప్రారంభించుటకూ, క్రిదారంగపంట ధనులకూ సౌఖ్యలేమన్ కూ, విలువైన వస్తువుల కొనగోలునకూ శుభముకాదు.

మధ్యాహ్న పాయం సమయములు బహిరంగ సభలకూ వ్యాపార సంబంధ విషయములకూ, సౌఖ్యలేమన్ కూ శుభముకాదు

వ్యాపారరంగం: బంగారము, మాసెగింజలు, స్టాకులు షేర్లధర తగ్గును వెండి, వస్త్ర జనపనార యత్తధర స్థిరంగా మండును.

ఆంధ్రభూమి

శుక్రవారం 27, మే 66

పిలవని పేరంటం

ఇండియాకు అణ్వస్త్ర రక్షణ కల్పించాలని ఎందుకోగాని బ్రిటిష్ ప్రధాని విల్సన్ చాలా ఆదుర్దాపడుతున్నారు. వారం రోజులలోనే ఈ సమస్యపై రెండుసార్లు ఆయన కామన్స్ సభలో ప్రకటనలు చేశారంటే ఆయన ఈ విషయాన్ని ఎంత తీవ్రంగా ఆలోచిస్తున్నారో స్పష్టమవుతుంది. కాని స్పష్టంకాని విషయమల్లా అయాచితంగా ఈ సంరక్షణ బాధ్యత నసు ఆయన తన భుజస్కంధాలపై ఎందుకు వేసుకుంటున్నారా అన్నదే

1962లో చైనా మనపై దండెత్తి వచ్చినవాటి నుండి ప్రపంచ వ్యాప్తంగా మనకు సంరక్షకులు చాలా మంది తయారైనారు. వాటినుండి క్రమంగా మనం ప్రతి విషయానికి ఇతరులపై ఆధారపడే జాతిగా మార్పు తెచ్చుకుంటూ వచ్చాము

చైనాతో మన వివాదానికి సంబంధించినంత వరకు లక్ష్యాలు, ఆశయాలు వేరైనా మనకు మిత్రదేశాలు కొన్ని ఉన్నాయి. వాటిలో ప్రధానంగా చెప్పుకోవలసినది అమెరికా.

ఇక బ్రిటన్, తమ జాతి గుణాన్ని అనుసరించి చైనాతో వాణిజ్యసంబంధాలు పెంచుకొంటూ, సైనికంగా కీలక వస్తువుల జాబితాలో సరుకులను సైతం చైనాకు అమ్ముకుంటున్నప్పటికీ అమెరికాను కాదని మనగల స్థితిలో లేదు గనుక, చైనా దురాక్రమణను ఎదుర్కోడానికి మనకు కూడా ఎంతో కొంత సహాయం చేసినది. ఇది వంతుతీర్చుకోవడం తప్పితే మన పై సానుభూతికి చిహ్నంమాత్రం కాదన్న విషయం పాకిస్తాన్‌తో గత సెప్టెంబర్ నెలలో మనకు సంభవించిన పోరాట సమయంలో స్పష్టమైనది.

ఇప్పుడు చైనాకూడా అణ్వస్త్రాలుకల రాజ్యంగా అవతరించడంతో అణ్వస్త్రాలు కల రాజ్యాలకు, లేని రాజ్యాలకు కూడా కొత్త సమస్యలు ఎదురైనాయి. అణ్వస్త్రాలు కల రాజ్యాల సంఖ్య పెరగడం అగ్రరాజ్యాలసలదే వాటికి పరిమితం పెట్టవలసిన విషయం వేరే చెప్పనవసరం లేదు సంపూర్ణ నిరాయుధీకరణ వారికంతకంటె ఇష్టం కాదు పోతే నిరంతరం ఈ విషయంలో చర్చలు మాత్రం సాగిస్తూ ఉంటారు. మధ్య మధ్య కొత్త ప్రతిపాదనలు మోపుతూ వస్తుంటారు. అణ్వస్త్ర నిషేధ సమస్యను ప్రస్తుతానికి అలా ఉంచి అణ్వస్త్ర వ్యాప్తిని వెంటనే నిరోధించాలని ప్రతిపాదించడం ఇటువంటిదే. బాధ్యతారహితమైన దేశాలకు అణ్వస్త్రాలు లభిస్తే ప్రపంచ శాంతికే ముప్పు వాటిల్లుతుందని వారి వాదం. కాని తాము మాత్రం కొత్త ఆయుధాల ఉత్పత్తిని, ప్రయోగ పరీక్షలను మానరు కాదంటే అణ్వస్త్రాలు లేని రాజ్యాలన్నిటికీ అణ్వస్త్రాలుకల రాజ్యాలన్నీ సమష్టిగా రక్షణ కల్పించాలంటారు. అదెలా సాధ్యమవుతుందో వారికే తెలియాలి.

చైనా మూడవ బాంబును పరీక్షించడం, అది అనుకున్నదానికంటె ఎక్కువ శక్తివంతమైనది కావడం వల్ల మన దేశంలో కొంత ఆందోళన చెలరేగినమాట వాస్తవమే. అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకోసం మాత్రమే వినియోగించాలన్న లక్ష్యంతో ముందుకు సాగిన మన దేశం ఈ రంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించినది కాని ఈ అపూర్వ శక్తి మారణాయుధాల ఉత్పత్తికి దుర్వినియోగంకాకుండా చేయాలన్న ప్రయత్నంలో మాత్రం మనం అంతగా సఫలం కాలేకపోయాము. అవడం కష్టంకూడా. కాని అణ్వస్త్ర నిర్మాణానికి అవసరమైన విజ్ఞానం మనకుంది గనుక ఆత్మరక్షణ కోసం మనమూ అణ్వస్త్రాలను నిర్మించాలని ప్రభుత్వంపై ఇటీవల దేశంలో ఒత్తిడి ఎక్కువైంది. అణ్వాయుధాలను నిర్మించే ప్రసక్తే లేదని మొదట ప్రకటిస్తూ వచ్చిన మన నాయకులు ఇప్పుడు అంత ఖండితంగా మాట్లాడటం లేదు. పైగా ఈ సమస్యను అవసరమైతే పునరాలోచిస్తామని కూడా అంటున్నారు.

బ్రిటన్ మనకు అయాచితంగా అణ్వస్త్రరక్షణ కల్పిస్తామంటూ ముందుకు రావడానికి బహుశా ఇదొక కారణమై ఉంటుంది.

పోతే హిందూ మహాసముద్రంలోని దీవులలో బ్రిటన్-అమెరికా ఒక సైనిక స్థావరాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆమధ్య యత్నించాయి. దానికి ఈ ప్రాంతంలోని దేశాలనుండి, ప్రధానంగా మన దేశంనుండి తీవ్ర వ్యతిరేకత వచ్చినది. ఈ అణ్వస్త్ర రక్షణ పథకం అమలుజరిగితే భారత భూభాగంపైనే అటువంటి స్థావరం ఏర్పాటుచేసుకోడానికి అవకాశం ఏర్పడుతుంది. వారి అపూర్వమైన ఔదార్యానికి ఇదికూడా ఒక కారణం కావచ్చు.

కాని వారి సంరక్షణలో ఉండటానికి మనం సిద్ధంగా ఉన్నామా అన్నదే ప్రశ్న. దానికి సమాధానం చెప్పవలసినది కేంద్ర ప్రభుత్వమే.

నిజామాబాదులో గీతా కాన్వెంట్ స్కూలు

నిజామాబాదు, మే 26

ఈ సంవత్సరమంతా శార్వరీ నామ సంవత్సరంలో రెండు పారిశ్రామిక శిక్షణ పాఠశాలలు ఏర్పాటు అవుతున్నట్టు నిజామాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. రాజారెడ్డి ఇక్కడి విలేకరులకు తెలియచేశారు.

గుడుకులం పద్ధతిలో గీతా కాన్వెంట్ స్కూలు నిజామాబాదులో ప్రారంభం కానున్నట్టు తెలియవచ్చింది.

సోనాల గ్రామంలో సంతాన నిరోధక శస్త్రచికిత్సా శిబిరం

నిజామాబాద్, మే 26 (ఎ.ఎస్.ఎస్)

బోధన్ తాలూకాలో సమితి అధ్యక్షుడు శ్రీ లక్ష్మణరావుయాదవ్ సోనాల గ్రామంలో సంతాన నిరోధక శస్త్రచికిత్సా శిబిరం ఏర్పాటుచేయించారు.

నెమ్మదిలేని లోకం

ఇటీవల ఒకసారి భారత ఎయిర్ లైన్సు కార్పొరేషను విమానంలో ప్రయాణంచేస్తూ, చైనాగురించి ప్రముఖ అమెరికన్ పత్రికాధిపతి ఎ. డోక్ బార్నెట్ రచించిన గ్రంథాన్ని చదవడం తటస్థించింది. "1840లో చిన్న బ్రిటిషు యుద్ధనౌకలు జరిపిన కాల్పులు ఫలితంగానే చైనాలో పాశ్చాత్యులకుస్థావరం ఏర్పడిందనీ, అదే చైనాలో విప్లవానికి అంకురార్పణఅనీ" బార్నెటు వ్రాశాడు ఆ రోజులలో చైనీయులు అవమానాలకు యమయాతనలకూ గురికావడం వల్లనే శక్తిమంతమైన ప్రపంచ రాజ్యంగాస్థిరపడడానికి చైనాతీవ్రంగా యీనాడు కృషిచేస్తున్నది.

రెండేళ్ళక్రితం మనం పండిట్ జీని కోల్పోవడానికి దీనికి పొత్తు ఎలా కుదురుతుంది ప్రతి జాతికీ శక్తిమంతమైన, జాయకుడు వుండాలి దేశ ప్రజల గౌరవ విశ్వాసాలు ఆయన మీద గాఢంగా వుంటాయి. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ భారత ప్రజల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిన

చంచల్ సర్కార్

జాయకుడు పండిట్ జీ. తమ మిత్రులను బంధువులను మర్చిపోకారేమోగాని, వైస్రాయిని మాత్రం భారతజాతి మరువలేదు కుల మత విభేదాలను విస్మరించి జాతిపట్ల తమ బాధ్యతేమిటో పండిట్ జీ భారతజాతికి తెలియచెప్పారు. అయితే ఒక వ్యక్తి నిర్వహించగల కీలక పాత్రకు పరిమితులున్నాయి. చైనీయుల వ్యక్తిగత జీవితాన్ని క్రమబద్ధంచేసి, జాతీయకృషి నిర్వహణకు వారిని ఆకర్షించడానికి చైనాలో అనేక సంస్థలున్నాయి. పండిట్ నెహ్రూ భారత దేశ పునరుద్ధరణకు నవ భారత నిర్మాణానికి కమ్యూనిజమే ఎంతగానో తోడ్పడ జాయని గుర్తించి ప్రజలను సిద్ధం చేశారు. చైనాలో వ్యక్తి ఆరాధన బహుశా ప్రయోజనకరమైన కమ్యూనిజమన్న సౌకర్యాలు వుండకూడా మావో పాదించిన విజయాలకంటె భారతదేశంలో పండిట్ నెహ్రూ ఈ రంగంలో ఘన విజయాలను సాధించారు. సువిశాలమైన ఈ దేశంలో, ప్రజల ఆదరాభిమానాలను పొందినంత మాత్రాన సరిపోదు పరిస్థితులు మారాలంటే కమ్యూనిజమన్న సంస్థాగతంగా, అంటే జాయకులనుంచి ప్రజలకూ, ప్రజల నుంచి జాయకులకూ, పరస్పరాభిప్రాయ వివర్తనకు, అభివృద్ధికి దారితీయాలి. ఈ విషయంలో మనం 80 శాతం 40 వరకు సాధించి వున్నాం. పండిట్ జీ కూడ ఈ విషయాన్ని గుర్తించలేదు. గుర్తించినట్లయితే, దానిని మార్చడానికి అయన ప్రయత్నం చేసివుండేవారే

ఈ వ్యాసం మొదట్లో చైనా ప్రస్తావని తేవడం ఎంత అప్రస్తుతమో, అటువంటి మరొక ఉదంతాన్ని యిక్కడ ముచ్చటిస్తాను.

ఇటీవల కలకత్తాలో, మునిసిపల్ కార్పొరేషనులో వాక్సినేటరుగా పని చేస్తున్న ఒక స్త్రీతో నేను మాట్లాడడం సంభవించింది. ఆమె రోజూ కాలినడకన ప్రయాణంచేసి ప్రజలకు మశూచి టీకాలు వేస్తుంది. కలరా ఇంజెక్షన్లు యిస్తుంది. మురికి పేటలలోని వారికి టీకాలు వేయాలన్నా, కలరా ఇంజెక్షన్లు యివ్వాలన్నా, పోలీసువారు ప్రక్కన వుంటే తప్ప వారు వినరు. ఇప్పుడు మశూచివ్యాధి చాలవరకూ తగ్గింది. ఆమె వారానికి ఆరు నుంచి ఏడు రోజులు అవిధంగా పనిచేస్తుంది. అదివారం సాయంత్రం మాత్రం శలవు. విడి శలవులు అంటూ లేనేలేవు. ఆమె జీతపు స్కేలు రు. 75-150 వేతన అలవెన్సులు లేవు. ప్రావిడెంటుఫండు సౌకర్యమూ లేదు ఆమె 9 సంవత్సరాలనుంచీ పని చేస్తున్నా, ఉద్యోగం శాశ్వతంగాలేదు. ఈ విషయమే ఆమె నాకు ఫిర్యాదు చేయలేదు నేను అడిగినప్రశ్నలకు సమాధానాలు మాత్రం యిచ్చింది. ఆ జీతంతో కలకత్తావంటి నగరంలో, ప్రస్తుత ధరలలో, ఆమె జీవితం సాగిస్తోందంటే ఎంతో ధైర్యశాలి అయివుండాలి. ఆమె భర్తకూడ అదే ఉద్యోగంలో వున్నాడు అయిన ఉద్యోగం ఎడుగూడోడుగూ లేనిదే. కలకత్తా, బొంబాయి, ఢిల్లీ నగరాల సంగతి తెలిసినవారికి, ఆ రంపపుతుల వర్చేజీతంతో ఎట్లా బ్రతుకుతున్నారో తెలుస్తుంది.

అసలు సమస్య ఏమిటంటే, చాలీచాలని జీతాలతో, కాలం గడుపుతున్నవారు మన దేశంలో లక్షలమంది వున్నారు. ఉక్కు చట్టంలో బిగించినట్లు అర్థిక విషవలయంలో చిక్కుకుని, అందులో వుండలేక, బయటకు పోలేక, నిత్యమతమవుతున్నారు. పరిస్థితులు ఈనాడు కాస్త సయమని ఆమె చెప్పింది

ఇంతకుముందు, మునిసిపల్ కార్పొరేషను వాక్సినేటర్లను మొదట్లో రెండు మూడు వేలపాటు నియమించి తర్వాత తీసివేసేవారు. అంటువ్యాధులు అంతరించి పోవని. వాక్సినేటర్లకు పని వుండనే వుంటుందనీ. డాక్టర్ బి. సి. రాయ్ గుర్తించారు.

భారతదేశంలోని ప్రజలలో, తాము దేశానికి చేయగల్గింది కొంత వున్నదని ఎంతమంది గుర్తించారు? ప్రతి ఒక్కరూ ఎక్కడో ఒకచోట తలదాచుకోవాలి. పెద్ద నగరాలలో ఇళ్ళ అద్దెలు తారాపథాన్ని అంటుతున్నాయి. ప్రభుత్వం మాత్రం ఇళ్ళ అద్దె కంట్రోలరు కార్యాలయాన్ని మాత్రం వేలకొద్దీ అందువల్ల ప్రజలకు ఎంతవరకూ ప్రయోజనం కలుగుతోంది పెద్దనగరాలలో, ఇళ్ళ ప్లానులను ఆమోదించడానికి, విద్యుచ్ఛక్తి కనెక్షనులు యివ్వడానికి, నీటి కుళాయిలు ఇళ్ళలో పెట్టడానికి లంచంయిస్తేతప్ప, పనులు జరగవు ప్రజలు తిండిగింజలకోసం, రేషన్ కోసం గంటలు, రోజులతరబడి క్యూలలో నిలబడాలి. బ్లాకుమార్కెటులో అన్ని వస్తువులు దొరుకుతాయని అందరికి తెలుసు. బ్లాకుమార్కెటు జాతీయమవుతోంది ప్రజలలోనూ, ప్రభుత్వ శాఖలలోనూ, కొన్నివర్గాల వారయినా నిజాయితీ పరులని ప్రజలకు నిరూపించడానికి పండిట్ జీ ప్రయత్నించేశారు బ్లాకుమార్కెటు ప్రస్తావనవస్తే ఆయన మండిపడేవారు ఇప్పుడు అట్టి ఆగ్రహంకలిగే వారెవరైనా వున్నారా? ఆయన పెడలొప్పులు పెట్టినంతమాత్రాన ఒరిగింది ఏమీలేకపోయినా, అమాత్రం బాధపడేవారు వున్నారా?

ఏదేశంకూడ మేధావులు, యువజనులు, హృదయపూర్వకంగా తోడ్పడితే తప్ప, చరిత్ర ప్రసిద్ధిపొందజాలదు. నేటి భారతదేశంలో అట్టి బాధ్యతలు ఏమి వున్నాయి? పండిట్ జీ వారి అండను వున్నానన్న అభిప్రాయం కలిగించారు. ఇప్పుడు అటువంటిది ఎక్కడా కన్పించదు.

ఒక్క ముక్కలో చెప్పాలంటే, మన విద్యావిధానం, మన జాయకులు, మన పార్టీలు పండిట్ జీ విధానాలను ఆదర్శాలను అమలు జరుపుతున్నారా? అధునిక విధానాలతో సైనికంగా శక్తివంతమైన దేశంగా ఆర్థికంగా పటిష్టమైన దేశం రూపొందితే చాలన్న ఆకాంక్ష ప్రజలలో ఎంతవరకూ వుంది?

సోషలిజం అంటే అరచేతిలో వైకుంఠం అనుకుంటూరు నిరుద్యోగ సమస్యను పరిష్కరించి పౌరులందరికీ వల్లచాకిళ్లకు వైద్య సౌకర్యాలు కల్పించడం ప్రజాస్వామిక దేశంలో అత్యవసరమని ప్రొఫెసర్ గున్నార్ మిర్డల్ వ్రాశారు. పేదలకు, పిల్లలకు ఉన్నత జీవన వ్యయ ప్రమాణాలు కల్పించాలి.

పశ్చిమ యూరప్‌లో యీనాడు పెట్టుబడిదారీ వ్యవస్థే పూర్తిగా మారిపోయింది ముఖ్యంగా జర్మనీలో చేటి పరిస్థితులు సోషలిస్టు వ్యవస్థలోని పరిస్థితులకు ఏవిధంగానూ తీసిపోవు. మన సంగతేమిటి? మనకు సదలించడానికి అవకాశాలు గల సిద్ధాంతాలున్నాయి. ఒకేసారి పెట్టుబడిదారీ విధానాన్ని సోషలిస్టువ్యవస్థనూ మార్చివేయగలం. పలితంగా ఏమిటి ఎదురూ బొదురూ లేని ఆర్థిక వ్యవస్థ స్థిరపడుతుంది పండిట్ జీ పెట్టుబడిదారీ వ్యవస్థ, సోషలిస్టువ్యవస్థలలోనిమార్పులు గ్రహించినా గ్రహించకపోయినా, ప్రజలను ఉత్తేజపరిచి. స్వీయ ప్రయోజనాలకంటె సమాజ ప్రయోజనాలు ఎక్కువ ముఖ్యమన్న భావం ప్రజలలో కలిగించారు అక్కడే పండిట్ నెహ్రూలేని లోటు కన్పిస్తుంది. అయన అనుసరించిన తత్వాత. మనలో స్వార్థం మరింత పెరిగింది.

జీతం హెచ్చించాలని నిజామాబాద్ హైవేస్ సిబ్బంది అభ్యర్థన

హైదరాబాదు మే 26 ఎ.ఎన్.ఎస్

నిజామాబాద్ జిల్లా హైవేస్ సిబ్బంది యూనియన్ తరపున యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కేమూరి బాలయ్య సభ్యుల కోరికలను వివరిస్తూ పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి శ్రీ టి. వి. రామారావులుకు నిన్న టెలిగ్రామ్ ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు.

వేతనాలపెంపుకు పునర్వ్యవస్థీకరించాలని, కొలువుల క్రమబద్ధీకరణ అమలు పరచాలని ఈ శాఖకు చెందిన ఇతర సిబ్బందితోపాటు వాచ్‌మన్‌కు కూడా కరువుభత్యం ఇవ్వాలని ఈ విజ్ఞాపన పత్రంలో కోరారు.

అప్పంగికర్ మృతికి సంస్కృత భాషాసమితి సంతాపం

హైదరాబాదు, మే 20 (ఎ.ఎన్.ఎస్)

సంస్కృత భాషా ప్రచారసమితి కార్యవర్గ సమావేశం రేపటి ఆదివారం బాడీ మురళీధర్ బాగ్‌లోని అయుర్వేద పరిశోధనా సంస్థ కార్యాలయంలో జరిగింది. శ్రీ విఠల్ రావు దేశపాండె అధ్యక్షత వహించారు.

సమితి ప్రధాన కార్యదర్శి గోపాల్ రావు అప్పంగికర్ ఆకస్మిక మరణానికి సంతాపం వెలిబుచ్చుతూతీర్మానించారు.

ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ రాజశేఖర్ పాండె నియుక్తి కార్యదర్శిగా శ్రీ రామాచార్య నియుక్తులైనారు.

ఆంధ్ర సారస్వత పరిషత్తు పరీక్షల ఫలితాలు

HYDERABAD, May 26

The following are the Roll Numbers of successful candidates appeared at the Andhra Saraswatha Parishath examinations held in the month of February, 1966:

PRATHAMIKA

FIRST CLASS — First: Miss V. Naga Rathna, Centre Dharmavaram. Second: Mr. M. Phakkera Reddy, Centre Central Jail, Hyderabad. Third: Mr. R. Vasudeva Charyulu. Centre Tenali.

FIRST CLASS: 15 17 28 29 37 40 56 60 65
127 66 67 68 69 70 73 92 93 96
202 32 33 56 61 62 63 64 89 90 98
319 25 28 29 30 33 34 35 43 57 58 61 70
450 61 63 65 66 68 72 92 98 99
500 02 04 05 07 11 13 26 28 29 and 30

SECOND CLASS: 16 35 38 39 44 47 50 51 58
109 21 22 24 29 33 71 72 75 76 84 87 94
203 04 11 12 29 30 34 36 37 38 39 41 42 43 46 47 49 52 53 54 55 60 65 66 85 91 92 99
300 02 03 17 18 21 44 56 59 64 65 73 82 85 97
401 05 28 49 62 69 81 83 85 89 96
501 06 08 10 14 15 18 19 and 22

THIRD CLASS: 7 8 18 42 43 49 54 55 62 63 74 75 76 77 90 92
104 10 15 16 18 19 30 32 36 58 63 77 78 80 83 85 89 95 98 99
201 05 06 07 09 10 13 17 27 31 44 45 48 57 72 78 82 83 84 86 88 93
304 05 07 11 12 15 31 32 41 47 60 62 63 76 83 84 87 91 95 98
408 12 16 19 24 26 31 34 38 39 42 45 47 48 51 58 67 70 74 90 94 95
509 12 20 23 and 24

PRAVESHA

FIRST CLASS — First: Mr. B. Kumara Swamy, Roll No. 360, Centre Nagar Kurnool. Second: Mr. T. Krishna Murthy, Roll No. 239, Centre Parkal. Third: Mr. J. Pentaiah, Roll No. 359, Centre Nagar Kurnool.

FIRST CLASS: 122 75 77 82 89 94 99
237 39 41 45 48 49 50 52 55
335 42 48 51 52 56 58 59 60 61
62 64 65 66 67 68 70 77
418 62 65 66 67 68 69 70 75 76 77 79 80 82
507 45 46 47 49 50 58 67 69 70
75 76 78 82 86 88
612 18 21 22 26 27 33 36 43 49
50 53 69 71 73 74
749
841 60 92
905 08 33 50 56
1053 59 84 98 99
1101 04 23 24 and 34.

SECOND CLASS: 95
111 25 26 28 64 79 80 81 84 85
86 92 95 96 97 98
206 24 30 34 35 40 42 43 44 51
76 89
308 23 29 32 38 39 50 53 54 55
63 69 78 80 81 90 91 96.
416 17 19 21 22 33 34 41 71 72
73 74 78 81 84 87 88 91 92 94 95
96 98.
501 04 11 21 23 25 28 30 57
59 60 61 63 64 65 66 73 74 80
81 84 85 87 89 90 91 92 95 97 98
605 06 07 11 13 15 17 20 25
29 30 32 37 39 42 45 46 47 48 52
54 56 57 61 64 65 72 76 77 78
82 83 84 88 89 96.
706 25 39 40 48 52 57 58 61 62
67 68 72 74 78 80 85 86 87 90
92 96.
809 10 22 23 31 32 36 37 40 46
53 54 61 66 72 76 77 78.
900 13 17 21 22 24 27 28 29 35
45 52 57 58 59 74 96.
1030 31 34 35 36 38 43 48 50
51 52 55 56 57 61 62 63 85 86 87.
1100 02 03 05 06 12 12 16 20
22 26 27 28 29 32 and 38.

THIRD CLASS: 21 27 28 32 47
53 57 70 77 99.
102 13 19 24 47 56 63 67 76
83 93.
208 12 15 16 20 27 29 33 36 38
75 85 90 93 94.
402 03 04 20 29 36 42 49 52 54
59 86, 89 90 93 97 99.
500 02 03 09 10 12 13 16 18 19
22 26 27 31 33 51 53 56 68 71
93 99.
614 23 34 35 41 55 58 63 75
79 80 81 86 90 93 95 97 99.
708 09 17 23 24 29 31 32 41 42
43 45 46 50 51 56 60 64 66 89 91
95.
801 05 06 07 11 12 16 62 70 71
81 84 85 93.
910 11 12 14 19 31 34 36 37
38 40 43 48 60 67 71 76 80 81.
1011 15 32 33 39 40 42 44 46
47 54 58 67 69 71 81.
1107 31 35 and 1136.

VISHARADA POORVABHAGAMU:

FIRST CLASS: Nagineni Leela Prasad, Roll No. 433 Kaikalur Centre.

SECOND CLASS: 126 34 203 62 362 572 668 1017 70 1165 1302 24 37 71 75 83.

THIRD CLASS: 33 55 70 76 78 83 87 89 90 97.
116 17 27 29 35 36 38 39 52 55
58 59 68 69 70 72 75 80 84 93
95 96 97 98.
200 11 12 15 16 18 23 26 27 28
32 33 36 37 40 41 45 51 53 54 55
59 60 61 65 66 76 78 79 80 86 87
88 92 93 94.
310 11 17 20 21 23 29 33 34 35
36 41 57 59 60 61 67 68 69 71 74
78 79 80 81 84 85 86 87 88 89 90
91 94 96 97 98 99.
401 02 03 04 05 06 09 10 11 13
14 15 18 21 23 25 26 27 28 30 31
32 35 39 41 42 43 44 45 46 47 48
51 53 54 55 56 59 60 62 64 69 70
71 72 73 74 76 77 78 87 88 89 90
92 95 96 97 99.
501 02 07 08 09 11 12 14 15 16
21 24 25 26 27 29 31 34 38 39
41 42 44 45 48 49 50 52 54 55 56
57 58 59 66 68 69 70 73 74 75 79 80
84 87 88 94.
605 09 12 13 14 15 17 18 19 20
22 26 27 34 44 47 50 51 57 63 65
66 70 73 80 88 90 91 94 95 96 97.
700 01 04 08 16 21 23 25 26 28
34 36 44 45 48 63 64 65 69 70 71
74 78 83 85 89 90 92 94 96.
800 06 15 16 21 23 24 25 38 40 42
50 52 53 58 61 62 63 66 69 71 73
78 81 95 97.
901 04 06 07 11 19 22 34 41 51
64 66 69 71 77 79 84 85 88 93 95
96.
1002 04 07 11 16 20 28 29 33
34 56 71 72 75 76 78 80 87 88 95.
1108 11 12 13 14 15 17 19 21 24
29 30 31 32 33 34 36 37 39 40
41 42 43 44 47 49 51 53 54 55 56
57 58 60 62 63 64 68 70 72 76 82
84 85 86 89 91 92 93 94 97 99.
1201 03 04 05 07 08 09 11 17
18 19 20 22 24 25 26 27 34 44 45
46 47 49 59 60 74 77 79 80 81 83 89
92 95 98.
1301 03 12 16 20 25 31 32 46 48
49 52 56 73 76 78 85 86 91 92 94
97 99.
1400 and 1401.

VISHARADA UTHARA BHAGAMU

First Class Nil.

Second Class: 6 36 78 110 111 114 159 161 182 205 329 426 and 463.

Third Class: 4 5 9 10 12 15 16 18
19 20 21 23 24 26 27 29 32 33 34
43 47 48 49 51 52 53 55 64 65 71
72 76 80 82 86 87 91 92 94 96 98
99.
100 02 03 05 06 07 08 09 12 13
15 16 17 19 20 21 32 33 39 50 52
54 55 56 57 58 60 62 63 64 65 66
68 69 70 71 72 73 74 75 76 78 79
80 81 85 86 94 95 98.
200 01 02 04 06 08 09 12 13 14
15 18 25 26 28 31 34 35 37 39 42
43 46 48 49 50 52 54 55 56 57 58 59
60 65 68 69 70 73 74 76 77 78 79 82
90 93 96 99.
300 01 02 03 06 07 10 12 16 17
19 24 26 27 37 38 39 40 41 43 44
46 47 49 51 52 53.
414 15 17 18 19 21 23 24 25 28
29 30 31 32 33 37 38 41 44 45 46
49 53 54 55 57 59 61 62 64 and 65.

The results of the candidates bearing Roll. Nos. 354 to 413 are withheld.

The results of the following candidates will be announced in due course.

Prathamika: 4 only.
Pravesha: 619 868 and 1137.
Visharada Poorvabhagamu: 408 649 1138 and 1171.
Visharada Utharabhagamu: 336 only.

జనవాణి

మెదక్ జిల్లాలో ధరల పెరుగుదల

అయ్యా!

మెదక్ జిల్లాలో జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పోవడం వల్ల పేదప్రజలజీవితం నానాటికి దుర్భరమౌతూంది కాయకష్టం చేసే కార్మికుడు దినానికి ఒక రూపాయి సంపాదించి ఈ సొమ్ములో ఆహార వస్తువులు కొనుక్కోవడం మిక్కిలి కష్టంగా ఉన్నది కిలో 1కి రీ రూపాయలకు కొనే మంచి సూనె పదిరోజులకు సరిపోవడంలేదు. కిలో బియ్యం కొనడానికి ఒక రూపాయి వెచ్చించినవుడు, ఇతర జీవితావసర వస్తువులను కొనుగోలు చేయడం సామాన్య మానవునకు దుర్భరసమస్య యౌతూంది ప్రభుత్వాధికారులు పేదప్రజల దయనీయ పరిస్థితిని సానుభూతితో పరిశీలించి ధరలను అదుపులో పెటడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

కోహీరు బి. అగమయ్య

* * * *

కాలేజీలలో సీట్లకు డొనేషన్లు రద్దుచేయాలి

అయ్యా!

కాలేజీలలో డొనేషన్లు తీసుకొని విద్యార్థులకు సీట్లు ఇస్తున్నారు. ఇది చాలా అన్యాయం ధనవంతులు డబ్బు చెల్లించి సీట్లుతీసుకొంటున్నారు. కాని బీదవారికి ఇది సాధ్యంకాదు మామూలు జీతాలు చెల్లించి చదువు కొనసాగించడమే వారికి కష్టంగాఉంటుంది. ఇటువంటి పరిస్థితిలో వారు డొనేషన్లు ఇవ్వడం దుర్లభం డొనేషన్ ఇచ్చేవారికి మార్కులు తక్కువ వచ్చినప్పటికి ఇబ్బందిలేదు. కాలేజీలలో డొనేషన్ కే మొదటిప్రాధాన్యం ఇస్తున్నారు అటు తరువాత యెక్కువమార్కులు వచ్చిన వారికి సీట్లుఇస్తున్నారు. సాధారణంగా డొనేషనులు ఇవ్వగల స్థితిలోని విద్యార్థులు బాగాచదవరు. ఇటువంటి విద్యా విద్యార్థులకు సీట్లుఇవ్వడం అనేక విధాల నష్టదాయకమైనట్టు అనుభవంవల్ల తెలుస్తూంది. విద్యాప్రమాణం క్షీణిస్తుంది ఎక్కువమార్కులు వచ్చిన విద్యార్థులకే అగ్రప్రాధాన్యం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నాను డొనేషన్ పద్ధతిని వెంటనే రద్దు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

పిడిందలబాబీ ఎస్. గోపాలకృష్ణ

* * * *

ట్రెయినింగు పొందని టీచర్ల ఇంక్రిమెంట్లు

అయ్యా!

హైదరాబాద్ జిల్లా పరిషత్తు అధికారులు శిక్షణపొందని ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్లు నిలిపివేస్తున్నారు. ఇంతకు పూర్వం 65-95 గ్రేడు పనిచేసే ఉపాధ్యాయులకు (శిక్షణపొందనివారికి) ప్రతివంవత్సరం రెండు రూపాయలు ఇంక్రిమెంటు ఇచ్చేవారు ఇప్పుడు దానిని కూడా నిలిపివేశారు. హైదరాబాద్ జిల్లాలోనే సమితి స్థాయి పని చేసే ఉపాధ్యాయులలో శిక్షణ పొందని ఉపాధ్యాయులు కూడా ప్రతి సంవత్సరం ఇంక్రిమెంట్లు పొందుతున్నారు. ఒక జిల్లాలో పనిచేసే ఉపాధ్యాయులలో ఉన్న ఈ వ్యత్యాసాన్ని ప్రతి వారు గర్హించక మానరు. శిక్షణ పొందని ఉపాధ్యాయుల బేసిక్ వేతనం 71 రూపాయలుమాత్రమే. ఇంత తక్కువ వేతనంతో ఇంక్రిమెంట్లు లేకుండా పని చేయడం దుర్భరమైన విషయం.

కాబట్టి జిల్లా పరిషత్తు అధ్యక్షులు విద్యాశాఖాధికారి ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు ఈవిషయమై తగు ప్రతిపాదించి నిలిపివేసిన ఇంక్రిమెంటు పునరుద్ధరించడానికి సముచితమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఒక ఉపాధ్యాయుడు

ఇబ్రహీంపట్టణం

* * * *

నీటి సరఫరాతో బాధ్యత తీరదు

అయ్యా!

కాలం కలిసివచ్చి ఆకస్మికంగా మండు వేసవిలో కృష్ణానదికి వరద రావటంతో "జూలై నెలకుకాని కృష్ణానీళ్లొస్తే నీటి సరఫరాచేయడం సాధ్యపడదు పోనీయ్యండి" అన్న తమ ప్రకటనను లోనికిరాలని ప్రభుత్వం మే 20వ తేదీన చేసిన "30 వారాలు ముందుగా నీటి సరఫరా" అన్న ప్రకటన రైతులకు అమృతాన్నం వలె తనుపట్టింది. అందుకే నిప్పులు చెరిగే వడగాలిని సైతం వరకు చేయక వారు మళ్లుపోసే ప్రయత్నం రైతులు కష్టపడి చేస్తున్నారు ప్రభుత్వ ప్రకటన వెనుక రంచి నీరు సరఫరా జరిగితే ప్రభుత్వం అశించిన విధంగా పంట దిగుబడిలో అభివృద్ధి సమపించడం శాయమే.

కాని, దైవికంగావచ్చిన వరదనీటి సరఫరాచేయడంతో తమ బాధ్యత తీరినట్టు భావించక ప్రభుత్వం రసాయనిక ఎరువులు, సరసమగు ధరలకు తగినంత సాలంలో రైతులకు అందునట్టు తక్షణ చర్య తీసుకోవాలి. గతసంవత్సరం "వారు మళ్ళు" కోటాలుల నెలకొల్పునవిధంగా. పిమ్మట 2,3 కోటాలు నవంబరులోనే పంచారు అందువలన పస్తా 1 కి రు. 60/- చొప్పున "బ్లాక్ మార్కెట్" అమ్ముకొని ప్రయివేటు వ్యాపారస్తులు లక్ష లార్జించుటకు అవకాశం యేర్పడింది. కిలోకోటాలు వస్తువైన "అమ్మోనియం సల్ఫేట్" పుష్కళంగా ప్రయివేటు వ్యాపారస్తులకు ఎల

వాణిజ్యభూమి

ఆల్విన్, వజీర్ సుల్తాన్, తుంగభద్రా ఇండస్ట్రీస్ పేర్ల ధర స్వల్పంగా పెరుగుదల

హైదరాబాదు మే 26

హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజిలో నేడు వ్యాపారం ఒక మోస్తరుగా జరిగి ధోరణి మిశ్రమ ధోరణిలో ఉంది

ఆల్విన్ మెటల్స్ వజీర్ సుల్తాన్ (ఆర్డినరి), తుంగభద్రా ఇండస్ట్రీస్ షాటాలధరలు పెరుగుదల చూపి వాటి ముగింపుధరలు క్రమంగా 11-25 85-50. 11-25 వద్ద ఉన్నాయి.

ముగింపు ధరలు (మే 24)

ఆర్డినరీ షాటాల జాబితా:-

చెక్ స్టయిల్స్:- ఆజమ్ జాహి 52-00, డి బి ఆర్ 72-50 ఎమ్.ఎస్ కె 1-37, పిరి సిల్క్ 5-25, ఉస్మాన్ షాహి 81-50, సూర్యలక్ష్మి 10-00, ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00, పెన్గన్ చెక్ స్టయిల్స్ 100-00, తెలంగాణా స్పిన్నింగ్ 10-00 విజయా స్పిన్నింగ్ 7-50

పేపర్స్:- సిర్పూర్ పేపర్ 11-98.

సుగర్స్:- నిజామ్ సుగర్ 50-00.

కెమికల్స్:- కెమికల్స్ అండ్ ఫార్మా స్యూటికల్స్ 15-00, కెమికల్ ఫెర్టిలైజర్స్ 6-75, బయోకెమికల్ అండ్ సింథెటిక్స్ 4-40, కోరమాండల్ ఫెర్టిలైజర్స్ 10-12, హిందుస్తాన్ పోలిమర్స్ 100-00, హిందుస్తాన్ పోలిమర్స్ కొంతభాగం చెల్లించినది 50-00

మిశ్రమ జాబితా:- సి.గ్రేడ్ కాలరీస్ 8-40, వజీర్ సుల్తాన్ టొబాకో 35-50, తుంగభద్రా ఇండస్ట్రీస్ 11-25, హైదరాబాద్ ఆస్బెస్టాస్ సిమెంట్ 58-00, పోటరీస్ 12-00 వస్త్రం సిమెంట్స్ 92-00 ఇండియన్ డెటోనేటర్స్ 100-00 ఇండియన్ డెటోనేటర్స్ కొంతభాగం చెల్లించినది 50-00, ఆటోఫీన్ లిమిటెడ్ 45-00,

ఇంజనీరింగ్:- ఆల్విన్ మెటల్స్ 11-25 మోపెడ్ ఇండియా 10-00

గవర్నమెంటు సెక్యూరిటీలు:- ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976) 88-00, 4 1/2 శాతం (1947) 88-00, 4 1/4 శాతం (1970) 88-00 (1972) 88-00. 4 శాతం (1967) 94-00, (1968) 94-00, (1969) 92-00, (1971) 86-00, 5 1/4 శాతం (1977) 93-00.

హైదరాబాదు స్టేటురుణాలు:- 4 శాతం (1967) 97-00 (1968) 97-00

డిబెంచర్లు:- తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం (1974) 900-00.

ప్రిఫరెన్స్ షాటాల జాబితా:- నిజాంసుగర్ 5 శాతం 17-50, నిజాం సుగర్ 4 శాతం 14-02. సిర్పూర్ పేపర్ 6 శాతం 76-52 వరి సిల్క్ 6 శాతం 125-00. వజీర్ సుల్తాన్ 7 శాతం 82-00, వస్త్రం సిమెంట్ 9.8 శాతం 92-55. ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9.8 శాతం 100-00, సూర్యలక్ష్మి షాటాస్ 9-5 శాతం 100-00. ఆంధ్రాబాంక్ 9-5 శాతం 100-00. తెలంగాణా స్పిన్నింగ్ 9-8 శాతం 10-00, విజయా స్పిన్నింగ్ 9.5 శాతం 100-00 ఆంధ్రా షాటాస్ 75-00

రైల్వేలు:- ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 210-00 ఎస్. ఎస్. రైల్వే 6 శాతం 220-00.

యూనిట్ రేటు

బొంబాయి, మే 25

రేపటిరోజున యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు.

అమ్మకపు రేటు 10-70.

తిరిగి కొనుగోలు రేటు 10-20.

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాసు, మే 25

నేడు మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం బాగా జరిగినా ధోరణి మాత్రం మిశ్రమంగానే కొనసాగింది.

ప్లాంటింగ్స్‌లో బ్లూమౌంటెన్స్ కొచ్చిన్ మలబార్స్ షాటాలలో తగ్గు స్థాయిలో మద్దతులభించగా పెరియకరమలై షాటాలధర 4-56వద్ద నిలవంగా ముగిసింది.

చెక్ స్టయిల్స్ జాబితాలో లక్ష్మి మిల్స్ షాటాలధర 50 పైసలు తగ్గింది

మిశ్రమజాబితాలో అశోక్ లీలాండ్స్ షాటాలు నిన్నటి రోజున కోల్పోయిన 5 పైసలను నేడు తిరిగి భర్తీ చేసుకున్నాయి.

బాయిలా జాబితా:-

దక్కన్ సుగర్స్ 6 97. బ్లూమౌంటెన్స్ 2-02, కొచ్చిన్ మలబార్స్ 6-85 కన్సాలిడేటెడ్ కాఫీ 32-50. కాక్టర్ లాసీ వ్యాలీ 3-45, పెరియకరమలై 4-56, లక్ష్మి 102-50, మదుర 31-00 సాఫ్ ఇండియా విస్కోజ్ 112-00 తిరువాన్కూరు రేయాన్స్ 16-55 అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 17-40 అశోక్ లీల్యాండ్స్ 5-80 టాల్కియా సిమెంట్స్ 12-20 ఇండియా సిమెంట్స్ 4-92: మెటూరు కెమికల్స్ 11-[illegible]

జగదు జాబితా:- సెక్యూరిటీలు:- భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1985) 98-00 4 1/2 శాతం (99-90) మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 1/4 శాతం (1970) 92 75 4 1/4 శాతం (1972) 88-25 4 1/2 శాతం (1974) 83-00

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 141-00, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 130-00, పంజాబ్ నేషనల్ బ్యాంకు 23-98

సుగర్స్:- ఆంధ్రా 9-78 కావేరి 87-00. ఇ ఐ డి. 30-25 కె సి పి. 22-25 మైసూరు 11-15.

రబ్బర్స్:- కైలాస్ 4-20. మలంకరా 18-87, రాజగిరి 27-75: వైకుండం 88-00

టీ:- దేవసోలా 28-10 హైరిజ్ బూరియా 13-25. హైల్యాండ్ 16-85 కాన్సుఖ్ 24-75 పార్క్ సైడ్ 26-00 పిరి మేడ్ 26-25 యునైటెడ్ నిలగిరి 20-85.

కాఫీ:- కాఫీల్యాండ్స్ 28-12 రాజేంద్ర 11-75.

చెక్ స్టయిల్స్:- కె గుకూరు వులెన్స్ 245-00. బకింగ్ హామ్ 226-00 కోయంబత్తూరు కాటన్ 145-00, కోయంబత్తూరు పయొనీర్ 175-00 దనలక్ష్మి 172-00 మెట్టూర్ 166-00 ప్రీమియర్ 248-00 రాజలక్ష్మి 77-25, వాసంత 178-50, వెంకటేశ్ 134.00.

సిమెంట్స్:- ఒరిస్సా 11-87.

కెమికల్స్:- ఫ్యాక్స్ 4-25. తిరువాన్కూరు కెమికల్స్ 18-50

టాస్సోర్స్:- స్టాండర్డ్ మోటార్స్ 10-00 ట్యూబ్ ఇన్వెస్ట్ మెంట్స్ 175-00

మిశ్రమ జాబితా:- బిన్నీ 278-30 కార్బొరండమ్ 175-20. మద్రాసు రబ్బర్ 8-77 ప్యారిస్ కన్సెంతనరి 3-30. క్యాలీ ఇండియా 116-50. టెక్స్‌టూల్స్ 95-00, యునైటెడ్ కెమికల్స్ 22-50 వెస్టర్న్ ఇండియా ప్లైయుడ్స్ 182-00.

నూనెగింజల మార్కెట్

బొంబాయి, మే 25

నేడు బొంబాయి నూనెగింజల మార్కెట్‌లో తగ్గుదల ధోరణి నేడు కూడా కొనసాగింది. మొత్తం మీద అమ్మకాలలో వెయ్యి క్యాండీల వ్యాపారం జరిగింది

అముదాలు (పెద్దెబరు) ప్రారంభ ధర 120-62 ముగింపుధర 119-75

వేరుశెనగ రెడీ 102-00 వేరుశెనగ మూకెరెడీ 45-50. అవిసెలు (జూన్) 141-50 అవిసెలు (సెప్టెంబరు) 145-75

హైదరాబాదు, మే 25

రెడీధరలు:-

అముదాలు 135-00

అముదం 81-00

వేరుశెనగ కర్నెల్ 174-00.

వేరుశెనగ మూకె 46-00

వేరుశెనగ రేకు 41-85

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి, మే 25

ముగింపుధరలు

స్టీల్స్:- టాటా ఆర్డినరి 152-00, ఇండియన్ బరన్ 27-20.

చెక్ స్టయిల్స్:- బొంబాయి డైయింగ్స్ 56-30 సెంటెక్స్ ఇండియా 52-00, వంచరి 537-00 ఇండియా యునైటెడ్ ఆర్డినరి 6-32 ఇండియా యునైటెడ్ వాయిదా 0-82, కోహినూర్ 255-50, స్టాండర్డ్ 49-00, స్వదేశి 200-00.

మిశ్రమ జాబితా:- అపోసిమెంటెడ్ సిమెంట్ కంపెనీ 148-50. బేలాపూర్ సుగర్స్ 172-00. బొంబాయి బర్మా ట్రేడింగ్ 48-20. బి. బి. పెట్రోల్ 1-84, ఇండియన్ కాపర్ 8-26, నేషనల్ రేయాన్స్ 460-00. హిందుస్తాన్ మోటార్స్ 17-60, ప్రీమియర్ ఆటో 84-50. ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 256-00 సిండియా 12-72 టాటా కెమికల్స్ 20-12 టాటాలోకోమోటివ్స్ 247-50 వోల్టాస్ 229-00 ముకుంద్ బరన్ 14-26 ఖటావ్ 145-00 టాటామిల్స్ 38-00 ఒరిస్సాసిమెంట్ 11-52 శివరాజ్‌పూర్ 14-52 టాటా ఆయిల్స్ 50-50 బాల్ చంద్ నగర్ 140-50 విమ్‌కో 208-00.

ప్రత్తి మార్కెట్

బొంబాయి, మే 25

బొంబాయి ప్రత్తిమార్కెట్ వ్యాపారంలో మందకొడి ధోరణి నేడు కూడా కొనసాగింది. (మే) డెలివరీ 910-00 వద్ద ముగిసింది. మొత్తం మీద వెయ్యి బేళ్ళ వ్యాపారం జరిగింది.

ఐ.సి.సి. విదర్భ ఎమ్. పి. వీర్ వార్ (ఆగస్టు) ప్రారంభధర 908-00 కనిష్ఠ ధర 907-00 ముగింపు ధర 907-25

బొంబాయి మార్కెట్

బుధవారం, 25-5-1966

వెండి రెడి	347-00
[illegible]	480-00

అనంతపురం కాటక ప్రాంతాలలో బావుల త్రవ్వకానికి ఏర్పాట్లు

భారత్ సేవక్ సమాజ్ రాష్ట్రశాఖ కార్యదర్శి వెల్లడి

కర్నూలు మే 25

భారత్ సేవక్ సమాజ్ రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. సుల్తాన్ హైదరాబాదు నుండి నేటి 12వ తేదీన 19వ తేదీవరకు అనంతపురం కర్నూలు జిల్లాలలోని కరువు ప్రాంతాలలో పర్యటించి ఆయా గ్రామాలలో కాటక పరిస్థితులను పరిశీలించారు 12వ తేదీన ఆయన అదనపు కాలువాలలోని పెద్ద తుంబళం చిన్న తుంబళం గ్రామాలను సందర్శించారు. చిన్న తుంబళం గ్రామంలో గ్రామీణ వైద్యశాలకు ప్రారంభోత్సవం చేసారు మర్నాడు అనంతపురం జిల్లాలోని ఉరవకొండ. తిమ్మాపురం కోడేరు లలోని లోక కార్య క్షేత్రాలను రాయదుర్గం తాలూకాలోని బి కొట్టాల లత్కవల్లి హామిడి కలూరు మొదలైన గ్రామాలను సందర్శించి కరువు పరిస్థితుల దృష్ట్యా స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలను అవగతం చేసుకొన్నారు ఆయా గ్రామాలలో జరిగిన సభలలో శ్రీ సుల్తాన్ ప్రసంగిస్తూ కరువు నివారణకు ప్రభుత్వం గైకొంటున్న చర్యలను భారత్ సేవక్ సమాజ్ తీసుకున్న కృషిని వివరించారు కాటక ప్రాంతాలలోని ప్రజలకు వలసిన సహాయాన్ని భారత్ సేవక్ సమాజ్ అందచేయగలదని ఆయన హామీ యిచ్చారు.

గాంధీ శతజయంత్యుత్సవ సంఘం తోడ్పాటుతో కర్నూలు. కడప అనంతపురం జిల్లాలలోని మంచినీటి ఎద్దడిని తొలగించడానికి సమాజ్ కృషి చేస్తుందని నిటారక వర్షపు ప్రాంతాలలో 600 మంచినీటి బావులను త్రవ్వించడానికి ఏర్పాటుజరుగుతున్నట్లు శ్రీ సుల్తాన్ వెల్లడించారు. ఉరవకొండలో స్థానిక పంచాయతీ అధ్యక్షుడు శ్రీ చిటా వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు బారు వేలమంది తరలివచ్చారు.

శ్రీ సుల్తాన్ కర్నూలు పట్టణంలోని లోక కార్య క్షేత్రాన్ని మహిళా సమాజాన్ని జానకి సదనాన్ని సందర్శించిన శాల్వాడి క్షేత్రాన్ని సందర్శించారు లోక కార్య క్షేత్రములోని పైలరింగ్ ఉపాధ్యాయిని శ్రీమతి అమ్మాయమ్మ శాల్వాడి క్షేత్రం ఉపాధ్యాయిని శ్రీమతి వెంకటరమణమ్మ లోక కార్య క్షేత్రం కమిటీ సభ్యులు శ్రీయుతులు డి మునుసామి తిక్కయ్య సంస్థ కార్యకలాపాలను పాల్గొన్న ప్రగతిని వివరించారు. లోక కార్య క్షేత్రంలో జరిగిన సమాజ్ కార్యకర్తల సమావేశంలో శ్రీ సుల్తాన్ ప్రసంగిస్తూ విశేషాలను విస్మరించి సేవాదృక్పథంతో సమాజ్ అభ్యున్నతికి కృషి చేయాలని అవసరమైనప్పుడు కాటక ప్రాంతాలకు వెళ్ళి అక్కడి ప్రజలకు సేవ చేయాలని ఉద్బోధించారు సమావేశానికి శ్రీ యం. శేషన్న అధ్యక్షత వహించారు. శ్రీ సుల్తాన్ జరిపిన పర్యటనలో శ్రీయుతులు యం. శేషన్న టి. జి తిమ్మయ్యనాయుడు యం. సుబ్బారావు, పి. హనుమంతప్ప సేతుమాధవన్ ఐ. ఓబయ్య ఆయన వెంట వున్నారు.

చెముురు సరఫరాలో లోపంవల్ల వ్యవసాయ పనులకు ఆటంకం

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ అధ్యక్షుని విమర్శ

హైదరాబాద్ మే 25 యు ఎన్ ఐ.

కరవాయిలు డీజిల్ ఆయిల్ సరఫరా లోపభూయిష్ఠంగా ఉండడంవల్ల వ్యవసాయ పనులకు తీవ్రంగా అంతరాయం కలుగుతున్నదని మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. కె. రెడ్డి నేడు ఒక ప్రకటన చేసారు

జిల్లా తాలూకా కేంద్రాలలో మాత్రమే చెముురు సరఫరా చేయడంవల్ల గ్రామాల నుండి రైతులు అంత దూరం రాలేకుండా ఉన్నారు ఎన్నో గ్రామాలు అసలు కిరసనాయిలు కేటాయింపులే లేవు

ఎవరికైనా అంత అవసరమైతే బ్లాక్ మార్కెట్‌లో కొనుగోలు చేసుకోవలసి వస్తున్నది కాబట్టి మూడు వేల నుండి ఐదువేలవరకూ ఇవ్వాలి. [illegible] డిపోలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేసారు.

క్రీడాకారులకు సముచిత ప్రోత్సాహం అవసరం

షక్కర్ నగర్ సభలో హైదరాబాదు మేయర్ విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, మే 8

షక్కర్ నగర్‌లో ఇటీవల జరిగిన నిజామాబాద్ ఫ్యాక్టరీ సిబ్బంది క్రీడోత్సవాల సందర్భంగా ఏర్పాటైన బహుమతి ప్రధాన సభలో హైదరాబాదు మేయరు శ్రీమతి పరోజినీదేవి పుల్లారెడ్డి ప్రసంగిస్తూ క్రీడాకారులు పెద్దల ఎదుట రాజకీయవాదులుగా వ్యవహరించాలనీ, సంస్థ ఆరోగ్యకరంగా ఉండడానికి దాని సభ్యుల మనస్సులు నిర్మలంగా ఉండాలనీ అన్నారు. తనను షక్కర్ నగర్ కు ఆహ్వానించి గ్రామీణ ప్రాంతాలలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను తిలకించే అవకాశం తనకు లభించనేనందుకు ఆమె క్రీడోత్సవాల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు

గతంలో బ్రిటిష్ ప్రభుత్వం మన క్రీడాకారులను తగు విధంగా ప్రోత్సహించినట్లు పేర్కొంటూ వీరికి తగిన అవకాశాలు వలసిన సౌకర్యాలు కల్పించవలసిందని మేయరు శ్రీమతి పరోజినీ పుల్లారెడ్డి కేంద్రప్రభుత్వానికి, ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసారు. అభివృద్ధి చెందిన తూర్పు దేశాలలో క్రీడలకు క్రీడాకారులకు ఎక్కువ ప్రాముఖ్యం యిస్తున్నట్లు తమ వెల్లడించారు

నిజామాబాద్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జి ఎస్ మణి అతిథులకు క్రీడాకారులకు స్వాగతం చెప్పి స్థానికంగా మంచి క్రీడాకారుల బృందాలు తయారు కావలసిన అవసరం ఎంతైనా వున్నదన్నారు. క్రీడోత్సవాల కమిటీ కార్యదర్శి శ్రీ టి ఆంజనేయ నివేదికను చదివారు క్రీడలపోటీలలో గెలుపొందిన వారికి శ్రీమతి పరోజినీదేవి పుల్లారెడ్డి బహుమతులను అందచేసారు అడ్మినిస్ట్రేటర్ అధికారి శ్రీ ఆంజనేయులు వందన సమర్పణ చేసారు.

సభకు హాజరైన ప్రముఖులలో హైదరాబాదు నగర డిప్యూటీ మేయర్ శ్రీ రహమత్ అలీ పెద్దమందికి జిల్లా అధికారులు అనధికారులు క్రీడాకారులు తలరు.

తొమ్మిదవ ఆంధ్రప్రదేశ్ వైద్యమహాసభ

అనంతపురం మే 25

తొమ్మిదవ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాన్ఫరెన్సు జూన్ నెల 26 తేదీనుండి 29 తేదీవరకు ఇక్కడ జరుగుతుంది డాక్టర్ హెచ్. ఎం రావు అధ్యక్షుడుగాను డాక్టర్ వి కె. రాజారామారావు కార్యదర్శిగాను ఒక ఆహ్వాన సంఘం యేర్పడింది. కాన్ఫరెన్సు ఇంజనీరింగ్ కాలేజిలో యేర్పాటు చేయబడింది ఆరోగ్య శాఖామంత్రులు శ్రీ యార్లగడ్డ వెంకటరామ ప్రసాద్ మహాప్రభు ప్రారంభోత్సవం జరుపుతారు ఆరోగ్య శాఖ డైరెక్టరు డాక్టర్ ఎ. టి. ఎ. అబ్దుల్ కాదర్ సెంట్రల్ కన్సల్టేటివ్ బోర్డు సభ్యులు అనేకమంది పాల్గొంటారు డాక్టరు ప్రత్యేక వ్యాసాలను సమర్పించడమేకాకుండా చర్చల్లో పాల్గొనబోతున్నారు

కాటక నివారణాలయం పిన్నిపాలెం శ్రీ రొద్దం హనుమంతరావు. నివారణాలు పై జ్ఞానిక ప్రదర్శనాలిస్తారు ఆఖరిదినమున సైనికుల బస్సులో తుంగభద్ర ప్రాంతాలకు వారు పరిశీలనాలను చూపించు యేర్పాట్లు కూడా జరుగుతున్నవి

కానుకగా 200 టన్నులు బియ్యం ఇరాన్ నుండి ఎగుమతి

న్యూఢిల్లీ, మే 25 (యు. ఎస్. ఐ)

భారతదేశానికి ఇరాన్ నిరాళంగా పంపుతున్న 200 టన్నుల బియ్యం సరకు ఈ నెల 27వ తేదీకి బొంబాయికి చేరుతుందని, నేడు అధికార ప్రకటన వెలువడింది

ప్రపంచ తుర్కాభా నివారణోద్యమానికి నెల దిన ఇరాన్ జాతీయకమిటీ భారతదేశానికి కానుకగా పంపడానికి అంగీకరించిన 500 టన్నుల బియ్యపు సరుకులో ఒక భాగంగా యిప్పుడు బియ్యం ఎగుమతి చేశారు.

ప్రత్యేక కొంకణ రాష్ట్రం ఏర్పాటుకు సిక్వేరా అభ్యర్థన

త్వరలో ఉద్యమం ప్రారంభించ దలచినట్టు ప్రకటన

హైదరాబాద్ మే 25 (ఎ.ఎస్.ఎస్)

"తక్షణమే గోవారాష్ట్రం. త్వరలో కొంకణ రాష్ట్రం"-నినాదంతో ఉద్యమం సాగించదలచినట్టు గోవా అసెంబ్లీలోని ప్రతిపక్షం "యునైటెడ్ గోవన్స్" పార్టీ నాయకుడు డాక్టర్ జాక్ డీసిక్వేరా నేడు ప్రకటించారు

ఉద్యమం శాంతియుత ప్రజాస్వామిక పద్ధతులపై సాగగలదని ఆయనతెలిపారు మహారాష్ట్రలోని పూనాతకాడి, రత్నగిరి జిల్లాలు, మైసూరులోని ఉత్తర దక్షిణ కెనరా జిల్లాలు. కేంద్ర పాలిత గోవా ప్రాంతంతో కొంకణ రాష్ట్రం ఏర్పడాలని ఆయన సూచించారు.

కొంకణ రాష్ట్రమే ఏర్పడితే ఈ రాష్ట్రం విస్తీర్ణం 15000 చతురపుమైళ్లు జనాభా 16 లక్షలు ఉంటుంది. మాతన రాష్ట్రానికి ప్రత్యేక రాష్ట్రంగా ఉండడానికి కావలసిన అన్ని స్తోమతలూ ఉన్నాయని శ్రీ సిక్వేరా అన్నారు.

ప్రత్యేక కొంకణ రాష్ట్ర కావాలన్న ప్రత్యేకఅభ్యర్థనను శ్రీ మొరార్జి దేశాయి. శ్రీ ఎస్. కె. పాటిల్ శ్రీ ఎస్. నిజలింగప్ప. శ్రీ హెచ్. వి కామత్ మొదలైన జాతీయ నాయకులు కూడా సమర్థిస్తున్నారని శ్రీ సిక్వేరా వెల్లడి చేసారు.

కొంకణ రాష్ట్రమే గనక ఏర్పడితే తాను దానిని సమూలా రాష్ట్రం చేయగలనని ఆయన అన్నారు.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ ఆహ్వానంపై తాను వి. ఐ. పి. పనులకు వెళ్లానని కూడా శ్రీ సిక్వేరా తెలిపారు.

పనుల సందర్భంలో ప్రధాని కాంగ్రెసు అధ్యక్షుని, ఇంకా ఇతర నాయకులను కలుసుకొని తమ అభ్యర్థన గురించి తెలియజేశానని ఆయన తెప్పారు.

కరీంనగర్ మార్కెట్ కమిటి కార్యాలయం భవన ప్రారంభోత్సవం

కరీంనగర్ మే 26

స్థానిక పెద్దపూర్ గంజ్‌లోని నిర్మించిన కరీంనగర్ మార్కెట్ కమిటి కార్యాలయం మరియు భవనాలకు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ శ్రీ కె సుబ్బారావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమం కరీంనగర్ జిల్లా పరిషత్ శ్రీ కె చొక్కారావు సభాధ్యక్షత వహించారు తర్వాత రావు గంజ్‌లో ఏర్పాటైన [illegible] కూలర్‌కు ప్రారంభోత్సవం చేసారు

కరీంనగర్ మార్కెట్ కమిటి అధ్యక్షుడు ముఖ్య అతిథికి తదితరులకు స్వాగతం చెప్పారు శ్రీ పాపయ్య వందనసమర్పణ చేశారు

మోటారుబోట్ల కర్మాగార సిబ్బంది జీతాలు పెంచాలని విజ్ఞప్తి

కాకినాడ మే 26

ఇటీవల ఇక్కడ జరిగిన రాష్ట్ర మత్స్య పరిశ్రమ శాఖ బోట్ యార్డు కార్మికులసంఘ నిర్వాహక సమావేశానికి డా. హనుమేష్ అధ్యక్షతన సమావేశాలు జరిగాయి. కాకినాడలో మోటారు బోట్లను మత్స్యపరిశ్రమ శాఖ పెంచి గ్రామీణ ప్రాంతాలలో ఉపయోగిస్తున్నట్టు ఆయన తెలిపారు

ధరల పెరుగుదలదృష్ట్యా బోటు యార్డు కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలను డా. హనుమేష్ పేర్కొని వీటిని వెంటనే పరిష్కరించడానికి చర్యలు గైకొనవలసిందని ప్రభుత్వాన్ని కోరారు

బోటు యార్డు కార్మికులకు తరగతి వారీగా జీతాలు పెంచాలని, ఇప్పుడు ఇస్తున్న వేతనాలను 25 శాతం మేరకు పెంచాలనీ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది 6 నెలలు సర్వీసు పూర్తి చేసిన బోటుయార్డు కార్మికులకు ఉద్యోగాన్ని ఖాయం చేస్తూ పెన్షన్, గ్రాట్యూటీ ప్రావిడెంట్ ఫండ్ మొదలైన కనీస సౌకర్యాలను కల్పించాలనీ 1961 నుండి జీతాలు ఇవ్వాలని సమావేశం విజ్ఞప్తి చేసింది

కలరాసోకి ఒకని మరణం

హైదరాబాద్ మే 26 (ఎ.ఎస్.ఎస్)

నల్లగొండ జిల్లా ఇదికుడ గ్రామంలో కలరా వ్యాధిసోకి ఒక వ్యక్తి మరణించాడు. గ్రామంలోని ఇంకా అనేకమందికి వ్యాధి సోకినదని నల్లగొండ నుండి వైద్య సిబ్బంది ఆ గ్రామానికి వెళ్ళినదని వేడిక్కడకు సమాచారం అందినది.

ఉత్తమ చిత్రాలకు రాష్ట్రపతి అవార్డుల బహూకరణ

న్యూఢిల్లీ, మే 26 (యు. ఎస్. ఐ)

దేశంలో జాతీయ సమైక్యతను తీసుకురావడానికి చలనచిత్రాలు సమర్థవంతమైన సాధనాలని శ్రీమతి ఇందిరా గాంధీ అన్నారు

1965లో ఉత్తమ చిత్రాలుగా ఎన్నికైన పిల్మ్‌లకు రాష్ట్రపతి అవార్డులను బహూకరించిన అనంతరం విలేకరులతో శ్రీమతి గాంధీ పై విధంగా అన్నారు

దేశ సమైక్యతాసాధనలో చలనచిత్రాలు నిర్వహిస్తున్న పాత్రను ఆమె ప్రశంసించారు చలనచిత్రాలు కేవలం వినోదం కల్పించే సాధనాలుగా మాత్రమే కాక విద్యాబోధనకు దేశ సమైక్యతకు కృషి చేయాలనికూడా ఆమె ఉద్బోధించారు.

విజ్ఞానభవన్ ఆడిటోరియంలో జరిగిన అవార్డుల బహూకరణోత్సవానికి దేశం నలుమూలల నుండి అనేక మంది కళాకారులు నిర్మాతలు నటనటులు ఫిల్మ్ దర్శకులు ఉన్నతాధికారులు హాజరైనారు.

కేవలం ఉత్తమ కళా బంధాలుగా నిర్మించిన చిత్రాలకు ప్రజాదరణ లభించడంలేదని ఉత్తమ ప్రమాణాలతో తీసిన చిత్రాలను ప్రోత్సహించడానికి యీ అవార్డులపథకం ప్రవేశపెట్టారని ఆమె అన్నారు. "చమేలీ" నవలను ఆమె ప్రశంసించారు.

సమాచార ప్రసార శాఖల మంత్రి డాక్టర్ రాజ్ బహదూర్ మాట్లాడుతూ ఫిల్మ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులను గూర్చి ప్రస్తావించారు. ఇబ్బందులు తొలగించడానికి ప్రభుత్వం గైకొంటున్న చర్యలను. ప్రభుత్వ పరిశీలనలోఉన్న ప్రతిపాదనలను గూర్చి ఆయన క్లుప్తంగా వివరించారు.

ఫిల్మ్ కళాకారులు నిర్మాతల విశాలాలతో ఫిల్మ్ పరిశ్రమ అభివృద్ధికై ఒక నిధిని ఏర్పాటు చేసే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి తెప్పారు

"వహీద్" నిర్మాతకు జాతీయ సమైక్యతా పతకం బహూకరించినప్పుడు సభికులు కరతాళ ధ్వనులు చేసారు. నిర్మాత తనకు లభించిన 20 వేల రూపాయల నగదు బహుమతిలో 5 వేల రూపాయలు స్వర్ణియా కాన్‌సిగ్ వృద్ధ మాతకు ఇస్తున్నట్టు ప్రకటించారు పేద పైన ఆసరాలేని ఆమెకు ప్రధాని ఇందిర 5 వేల రూపాయలు బహుకరించినప్పుడు అప్పర్ధనుడైతన ఆశ్రు పూరితనయనాలను తుడుచుకున్నారు.

టి. బి. శానిటోరియం సలహాసంఘ సమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం మే 26

టి బి శానిటోరియం సలహా సంఘం సమావేశం హైదరాబాద్ కలెక్టరు శ్రీ కె వామదేవరావు అధ్యక్షతన ఈనెల 24 వ తేదీనాడు జిల్లా కలెక్టరు కార్యాలయంలో జరిగింది

హాస్పిటల్ ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సలహాసంఘం పరిశీలించింది. ప్రమాద స్థితిలో ఉన్న రోగులకు ఇచ్చే ఆహార పదార్థాల ప్రమాణాన్ని పెంచాలని హాస్పిటల్ రోగుల నిమిత్తం కూరలు పండు మొదలైన వాటిని హైదరాబాద్‌లో కొనాలని నిర్ణయించారు.

హైదరాబాద్ జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం కోటిరెడ్డి పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ ముద్దా వీరమల్లప్ప ఆర్. డి. ఓ. శ్రీ మహబూబ్ అలి టి. బి. శానిటోరియం సూపరింటెండెంటు డాక్టర్ పి. సత్యం. ఇతర సభ్యులు హాజరైనారు.

రోగులకు సరఫరాచేసే మందులను పరిశీలించడానికి దిగువ పేర్కొనిన సభ్యులతో ఒక ఉపసంఘం ఏర్పాటు చేశారు.

ఆర్. డి. ఓ. శ్రీ మహబూబ్ అలి, టి. బి. శానిటోరియం సూపరింటెండెంటు డాక్టర్ పి. సత్యం. శ్రీ విశ్వనాథం

తిరుచానూరు పంచాయతీ భవనానికి మంత్రి ప్రారంభోత్సవం

హైదరాబాద్ మే 26 (ఎ ఎస్ ఎస్)

దేశంలో ఒక్క పూరిగుడిసెకూడా లేనివాడు దారిద్ర్యం అంతరించిపోవాలనే వ్యవస్థనే పంచాయతీ శాఖ మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మయ్య తిండిటి శుక్రవారంనాడు తిరుపతికి మూడుమైళ్ళు దూరంలో ఉన్న తిరుచానూర్‌లో గ్రామ పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం జరుపుతూ చెప్పారు.

తిరుచానూర్‌లో ముందిస్తే సభికులనుద్దేశించి అనుబంధ పథకం అనుబంధ పరిశ్రమలకు 2 కోట్ల రూపాయలు మంజూరుచేయాలని పంచాయతీ చేసిన అభ్యర్థనకు సమాధానంగా తిరుమల తిరుపతి దేవస్థానం సాలు పరిపాలనాయం 26 కోట్ల రూపాయలు ఉన్నదని సమీప భవిష్యత్తులో ఈ కాలపరిధి కోట్లకు పెరగగలదని అన్నారు.

మామిడితోట తగాదాలో ఒక స్త్రీ మరణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 25

పశ్చిమ గోదావరిజిల్లా వందంవాటి గరువు గ్రామంలో గత ఆదివారంనాడు మామిడితోట వివాదాన్ని పురస్కరించుకుని జరిగిన ఘర్షణలో ఒక స్త్రీ మరణించగా మరొక వ్యక్తి గాయాలు తగిలాయి సరిసి హనూర్తి అనే వ్యక్తిని గానవతమ్మను ఐదుగురు వ్యక్తులు ముసా కత్తితో పొడిచారని పోలీసుకు అధికార సమాచారం అందినది.



డిస్ట్రిబ్యూటర్లు: మైసూరు-గోవాలకు: హిందుస్తాన్ డిలర్స్ లిమిటెడ్ కింగ్‌కోఠి రోడ్ బెంగుళూరు ఫోన్. 70272
*తెలంగాణాకు ఆంధ్ర ప్రాంతానికు: 4-8 339 సుల్తాన్ బజార్. హైదరాబాదు ఫోన్: 43465 మరియు
పాత ఆంధ్రకు: రామ్‌గోపాల్ లిమి,

కావలెను

కొత్త పావులకు పనికి రెండు అమ్మాయిలకు సైకిల్ సేల్స్‌మెన్ కావలెను. జీతం సెక్యూరిటీ రు. 200/- ఇవ్వాలి. దరఖాస్తులను శ్రీ టి. కె. మొదలియార్ తిలక్ రోడ్, హైదరాబాద్ చిరునామాకు పంపండి. (ఆర్ - 8748)

సవరణ

4-5-66 తేది "ఆంధ్ర భూమిలో" 8వ పేజీలో 1వ కాలమ్ ప్రచురించిన ప్రకటనలోని సెం కి బట్టలలో మీర్ చౌక్ హైదరాబాదు ఆస్టిన్ ముందు జాబితాలో పి. ఓ అని చేర్చి చదువుకొనవలెను.

ది అల్యూమినియంక్ డస్ట్రీస్ లి., రామచంద్రపురం. హైదరాబాద్-32

కావలెను

పనిస్థలము-2 ఖాళీలు

యోగ్యతలు:

ఎస్.ఎస్.సి. వరకు చదివి ఐ. టి. ఐ. వారిచ్చిన సర్టిఫికేట్.

అనుభవము:

కనీసం 2 సం॥ అనుభవం వుండాలి.

వయస్సు:

30 సం॥ లోపు వయస్సు వుండాలి

వేతనం స్కేలు:

రు. 85-7-166

ప్రొబేషన్ కాలం:

ఒక సం॥ కాలం.

ఎమ్మెల్యేగా పనిచేసారు. ధృవపత్రాలు పంపిన తరువాత ఇవ్వబడును. సెలకు రు. 88 కట్టవలెను. ప్రొబేషన్ పీరియడ్ ఇన్ సెంటివ్ లోనికు వాస్తవ లోనికులను బ్యాండ్‌కు అర్హులగుదురు.

విద్యార్హతలు అనుభవము వయస్సు మొదలైన వివరాలతో దరఖాస్తులను ప్రొటెక్టు సూపరింటెండెంట్ వారికి తక్షణమే పంపవలెను తేది నుంచి పది రోజులలోగా అందేటట్లు పంపాలి.

(ఆర్ - 8746)

నోటీసు

1962 ఆంధ్రప్రదేశ్ వ్యాపారేతర కంపెనీల చట్టములో లిపి చదువబడిన 1956 కంపెనీల చట్టములోని 26వ విభాగమును పురస్కరించుకొని ఈ క్రింది పేరుతో ఒక సంస్థ ఏర్పడనున్నదని ఆదేశించు లైసెన్సుకొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు ఒక దరఖాస్తు పెట్టుకొనబడినదని ఇందు మూలముగా తెలియజేయడమైనది

"మధుమాధవ ఫైనాన్షియల్ ఆపోసియేషన్, 3-6-797 కింగ్ కోఠి రోడ్డు, హైదరాబాదు. ఆంధ్ర ప్రదేశ్ లిమిటెడ్ ప్రమోటరు ఎస్. కె. రుద్రయ్య" "ఫైనాన్షియల్ లిమిటెడ్" లేక "ఫైనాన్షియల్ లిమిటెడ్" అను మాటలు చేర్చుకుంటూ పరిమితభాధ్యతతో ఒక కంపెనీగా రిజిస్టరు చేయబడవచ్చును.

ఈ ఆంధ్రప్రదేశ్ లో ప్రయోగాత్మక తీర్మానాలు. ప్రత్యేకమైన ఆర్థిక లేదా వ్యాపారాన్ని ప్రతిపాదించేని ప్రజలు అదేక సంఖ్యలో ఆర్థిక కార్యకలాపములను అలవరచుకొనుటలో భారతీ కొద్దుడ ఉద్దేశంతోను, ఆంధ్రప్రదేశ్ లో సర్వోదయ సిద్ధాంతమును బాధి గ్రామీణ పరిశ్రమలను ప్రచారము చేయుట ద్వారా సామ సేవ చేయడమే ప్రధాన ఆశయం;

పై పేర్కొనబడిన కంపెనీ మెమొరాండం మరియు ఆర్టికిల్స్ అవి అసోసియేషన్ పత్రిక పై తెలిపిన దాని తీయడమైనది చూడవచ్చును. దాని దరఖాస్తును ఆక్షేపించు ఎవరేని వ్యక్తి ఎదురు పక్షం. కంపెనీ లేక కార్పొరేషను అట్టి ఆక్షేపణను ప్రచురణ తేదీ నుండి మువ్వది దినములలోగా హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమల శాఖ ఉప కార్యదర్శికి తెలియజేయవలెను. ఆక్షేపణ ప్రతిపాదన దానిని హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యాపారేతర కంపెనీల రిజిస్ట్రారుకు కూడ పంపవలెను.

(KUCHI)

నేడే చూడండి!

నవరాత్రి

బసంత్ * అలంకార్
హైదరాబాద్ సికింద్రాబాద్
3 ఆటలు 2.30 6.00, 9.30
రామా పిక్చర్ పాలెస్
కరంగల్ నిజామాబాద్
—నవయుగ

గోవధ సంపూర్ణంగా నిషేధించాలి

శ్రీమతి ఇందిరా గాంధీకి గోసంరక్షణ కమిటి విజ్ఞప్తి

కొంగాయి. మే 26 (యు.ఎన్.ఐ)

గోవధను సంపూర్ణంగా నిషేధించడంద్వారా గోసంరక్షణార్థమై నిరవధిక నిరాహారదీక్షను జరుపుతున్న మహాత్ముల ప్రాణాలను కాపాడాలని అఖిల భారత గోసంరక్షణ ఆందోళనోద్యమ కమిటి ప్రధానికి విజ్ఞప్తి చేసింది

ఎప్రిల్ 19వ తేదినుండి నిరవధిక నిరాహార దీక్ష జరుపుతున్న 20 మహాత్ములను ఢిల్లీ పనిమీలోని శివారు జైలులో నిర్బంధంలో వుంచాలని వివరిస్తూ ఈ కమిటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి ఒక విజ్ఞాపనపత్రం సమర్పించింది

నిరాహారదీక్ష జరుపుతున్న వారిలో కొందరి పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉన్నది. 24 మంది మహాత్ములు ఇప్పుడు నిర్బంధంలో వున్నారు. వీరు హోంమంత్రి భవనం యెదుట నిరాహారదీక్షను జరుపుతున్నారు.

ఈ విజ్ఞాపనపత్రం ప్రతులను కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులకు, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు పంపారు

ఈ సందర్భంలో వెంటనే చర్యలు తీసుకొనని పక్షంలో ఏ దురదృష్ట హేతువు వల్ల నైనా నిరాహారదీక్షలు జరుపుతున్న మహాత్ములలో కొందరు మృతి చెందినను, ఈ అందోళనోద్యమ తీవ్ర రూపం దాల్చగలదని విజ్ఞాపనపత్రంలో హెచ్చరించారు. కాబట్టి ఈ విషయంలో ప్రధాని జోక్యం కలిగించుకొని గోవధను పూర్తిగా నిషేధించి, నిరాహారదీక్ష జరుపుతున్న మహాత్ముల గోవుల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

మహిళామండలి, బాలవాడి భవనానికి మంత్రి శంకు స్థాపన

హైదరాబాద్. మే 26 (ఎ.ఎన్.ఎస్)

విద్యాశాఖమంత్రి శ్రీ ఎ. బలరామి రెడ్డి, తిరుపతిలో కేంద్రపాలిత శుక్రవారంనాడు మహిళామండలి బాలవాడి భవనాలకు శంకుస్థాపన చేశారు.

శ్రీ బలరామి రెడ్డి ఈ సందర్భంలో ఉపన్యసిస్తూ తిరుపతి దేవస్థానం లోర్డు రోడ్డు అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టాలని, కాలహస్తిలో యాత్రికులకు తగు సౌకర్యాలు సమకూరాలని చెప్పారు.

చిత్తూరు జిల్లాపరిషత్ అధ్యక్షుడు టి. బాగిరెడ్డి, తదితరులు కూడా ఈ సందర్భంలో ప్రసంగించారు.

నైజీరియాలో అన్ని రాజకీయ పార్టీలు రద్దు

లాగోస్ మే 26 (రాయిటర్)

నైజీరియా సైనిక ప్రభుత్వ కుట్ట రోజున దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను రద్దుచేసినట్లు పెడరల్ సైనిక ప్రభుత్వాధినేత దేశవ్యాప్తంగా ప్రసారం చేసిన రేడియో ప్రసంగంలో ప్రకటించారు.

లాగోస్‌లో కేంద్ర కార్యవర్గమండలి వారంరోజులపాటు జరిపిన సమావేశంలో గత కొన్ని నిర్ణయాలను పునర్పరిశీలించి కొన్ని బాధితుల సమ్మతిని పాటించాలని ఏకత్యతో ఈ చర్యలను నిర్ణయించినట్లు మేజర్ జనరల్ అగ్వియి - ఐరోనిసి తెల్పారు

రాజకీయ పార్టీలు మాతృదేశానికి పేర్లేరు జాతులకు సంబంధించిన యూనియన్లు ప్రాంతీయసంస్థలు మొదలైన వాటిని కూడా రద్దుచేసినట్లు జనరల్ ఇరోనిసి ప్రకటించారు.

జనవరి 16వ తేదీనాటి సైనిక విప్లవానంతరం జనరల్ ఇరోనిసి పదవి స్వీకారం చేశారు. పిక్కుమంది మాజీ రాజకీయ నాయకులను నిర్బంధంలో ఉంచారు

ప్రాంతీయ ప్రభుత్వాలను ప్రధాని రద్దుచేసి అయన రెండు సంవత్సరాల పునర్విభజన కార్యక్రమాన్ని ప్రకటించారు. తరిగి మామూలు ప్రభుత్వాన్ని ఎప్పుడో ఒకసారి నెలకొల్పడానికి అయన వాగ్దానం చేశారు.

బీహార్‌లో ప్రాచీన గ్రంథ భాండాగారం

4వ ప్రణాళికలో ఏర్పాటుచేయ దలచినట్లు సిన్హా ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 26

కాలుగవ ప్రణాళిక కాలంలో బీహార్‌లో చారిత్రక ప్రాధాన్యంగల ప్రాచీన గ్రంథ భాండాగారాన్ని నెలకొల్పదలచినట్లు బీహార్ మంత్రి శ్రీ సచ్చిదానంద్ సిన్హా నేడు ఇక్కడ చెప్పారు.

అమూల్యమైన ఈ చారిత్రక గ్రంథాలు, పత్రాలు ప్రస్తుతం బీహార్‌లో పెట్రోల్ రిజర్వుగుదిలో పడిలపరచబడిఉన్నాయని అయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లోని చారిత్రక గ్రంథాలను, పత్రాలను చూడడానికి శ్రీ సిన్హా నగరానికి వచ్చారు. భారతదేశ మంత్రిత్వశాఖ మధ్యప్రదేశ్, ఆంధ్రప్రభుత్వాలు మాత్రమే ప్రాచీన పుస్తక భాండాగారాలను నిర్వహిస్తున్నాయి.

సాంస్కృతిక వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ వి. వి. జి. రాజు, రాష్ట్ర ప్రభుత్వపు ఇతర అధికారులను శ్రీ సిన్హా ఇక్కడ కలుసుకొన్నారు.

మీనవోలులో అగ్ని ప్రమాదం: 200 గుడిసెలు దగ్ధం

(ఆంధ్రభూమి విలేకరి)

మదర, మే 26

ఇక్కడికి ఐదుమైళ్ల దూరాన వున్న మీనవోలు గ్రామంలో ఈ నెల 23వ తేదీ పగలు 10-1 గంటలమధ్య సంభవించిన అగ్నిప్రమాదంలో సుమారు 200 ఇళ్లు దగ్ధమైనవి. కొన్ని పశువులు మరణించాయి.

ఈ ఇళ్లు పేదలకు సంబంధించినవి వాటిలో ఉంచిన ధాన్యం నిల్వలు ధ్వంసమైనవి. అగ్నిప్రమాదం సంభవించిందన్న వార్త తెలియగానే మదిర పట్టణంలోని వర్తకులు అగ్నిప్రమాద బాధితులకు ధాన్యాలను తదితర ఆహారవస్తువులను విరాళంగా యిచ్చారు ప్రమాదం సంభవించి తత్వాత ఒకటు తడంలో అగ్ని మాపకదళాలు మీనవోలు గ్రామానికి వచ్చి గ్రామస్థులకు సహాయం చేశారు

పచ్‌మర్ఢీలో 10వతేదీన రాష్ట్ర సంగీత నాటక అకాడమీల సదస్సు

భోపాల్, మే 26 (పి. టి. ఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పచ్‌మర్ఢీలో జూన్ 10వ తేదీన జరుగనున్న రాష్ట్ర సంగీత నాటక అకాడమీల త్రైమాసిక సమావేశానికి అధ్యక్షత వహిస్తారని మధ్యప్రదేశ్ కళాపరిషత్ విడుదల చేసిన పత్రికా ప్రకటనవల్ల తెలుస్తుంది.

కేంద్ర సంగీత నాటక అకాడమీల మధ్య సమన్వయాన్ని పెంపొందించడానికి కేంద్ర అకాడమీ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రకటనలో చెప్పారు.

మరుసటివాడు ప్రధాని అఖిలభారత యువజన కాంగ్రెస్ మహాసభను ప్రారంభిస్తారు. ఈ మహాసభకు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు హాజరౌతారు.

బొంబాయి ఎ. ఐ. సి. సి తీర్మానంపై అతుల్యఘోష్ వ్యాఖ్య

మద్రాసు. మే 26 (యుఎన్ఐ)

బొంబాయి ఎ. ఐ. సి. సి. మహాసభలో పంటల బీమాపై న, వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలపైన ప్రవేశపెట్టిన తీర్మానాలు విప్లవాత్మకమైనవని కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యుడు. పార్లమెంటు సభ్యుడు శ్రీ అతుల్యఘోష్ నేడు వ్యాఖ్యానించారు.

ఈ రెండు తీర్మానాలవల్ల బొంబాయి మహాసభ ప్రాధాన్యం గణనీయమైనది. మన దేశంలో నిజజీవితంలో మాటికి 67 మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నప్పటికి కాంగ్రెస్ కూడా ఇటువంటి చర్యకు ఎన్నడూ పూనుకోలేదని ఆయన చెప్పారు.

పశ్చిమబెంగాల్ ఆహార పరిస్థితిని గురించి ప్రస్తావించగా, ఆహారసమస్య చాలా క్లిష్టంగా ఉన్నదని ఆయన సమాధానం చెప్పారు. ఆహార పైరులను పండించే భూములను భారీయెత్తున జనవనాల పైరులు వేయడానికి మార్చుటంవల్ల ఆహార రంగంలో క్లిష్ట పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తో కూడా కలిసి నేటి ఉదయం ఇక్కడికి చేరిన శ్రీ అతుల్యఘోష్ రేపటిరోజున ఇక్కడ కాంగ్రెస్ యువజన సమావేశాలలో ఉపన్యసిస్తారు,

పొగత్రాగే వారు లేని గ్రామం

జైపూర్ మే 26 (యు ఎన్ ఐ)

జైపూర్ జిల్లాలోని పారాలు అనే గ్రామంలో ఇప్పుడుఎవ్వరూ పొగత్రాగరు. అంటే అక్కడి వారికి మొదటినుండి పొగత్రాగే అలవాటులేదని కాదు. ఆ చిన్న గ్రామంలోనే కనీసం 600 మంది పొగత్రాగడానికి అలవాటు పడ్డవారు ఉండేవారు. కాని గ్రామ పంచాయితి ప్రచారం ఫలితంగా వారంరోజులక్రితంనాటే పొగత్రాగడం మానేశారు. ఇప్పుడు ఆ ఊళ్ళో బీడీలు కాని సిగరెట్లు కాని అమ్మరు. ఈ విధంగా ఆ గ్రామం దేశం లో 60 వేల రూపాయలు ఆదాచేయగలుగుచున్నది.

వియత్నామ్‌పై మన వైఖరి స్పష్టంచేయాలని ప్రధానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ మే 24 పిటిఐ

వియత్నామ్ సమస్య పరిష్కారానికి చొరవ తీసుకొని కృషిచేయాలని విదేశాంగ శాఖ వార్షిక నివేదికలో సూచించిన మార్గానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేయాలని కోరుతూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అఖిల భారతీయ సమాజవాదీ పార్టీ భారతీయ సమాజ అఖిల ఒక విజ్ఞాపన పత్రం సమర్పించింది.

అమెరికా ఒత్తిడివల్ల ఇండియా తన అలీన విధానానికి ఆచరణలో తిలోదకాలు వదలివేసిందని ఆపియా, అఖిలాలో సాగే ప్రచారాన్ని ఖండించాలని, వియత్నామ్ విషయంలో భారత ప్రభుత్వం తన విధానాన్ని స్పష్టపరచాలని కూడా ఆ విజ్ఞాపన పత్రంలో కోరారు. ఆ పత్రాన్ని నేడే పత్రికలకు విడుదల చేసారు.

మరో రష్యన్ కాస్మోస్ ఉపగ్రహ ప్రయోగం

మాస్కో మే 26 (ఎపి)

సోవియట్ యూనియన్ నిన్న కాస్మోస్ 119 ఉపగ్రహాన్ని ప్రయోగించినది ఉపగ్రహంలో పరికరాలన్ని సక్రమంగా పనిచేస్తున్నాయని టాస్ వార్తాసంస్థ ప్రకటించినది.

ఖమ్మంలో వడదెబ్బవల్ల ఎనమండుగురి మృతి

(ఆంధ్రభూమి విలేకరి)

ఖమ్మం మే 26

గత కొరోజులు [illegible] వడగాడ్పులకు [illegible] మంది మృతిచెందారు. [illegible] నిమిత్తం ఇక్కడ జిల్లా [illegible] తర్వాత ఒక కాలుడు [illegible] మరణించారు. ఖమ్మంలో మార్కెట్ సమీపాన ఇద్దరు గడివయమ్మలు పని పోయారని గాంధీకౌకు సమీపాన ఒక కాలువనికి పడకట్టగా చికిత్సనిమిత్తం ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు.

ఆస్పత్రిలో ఆ కాలుడు కోలుకొంటున్నాడు. గుట్టల బజారు ప్రాంతంలో ఇరువుల ఇటికి ఇదరు ఎండలో నడచి వచ్చిన మరో గ్రామస్థుడు నడకొట్టి మరణించాడు. వడగాడ్పులవల్ల ఆస్పత్రిలైన పెక్కుమందిని చికిత్సనిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు.

ఉదయం 10గంటలకు వీధులలో జనం తిరగడం లేదు. ఉష్ణోగ్రత 119 డిగ్రీలు నుండి 120 డిగ్రీలకు పెరుగుతున్నది. అర్ధరాత్రి దాటేవరకు వడగాడ్పులు వీస్తున్నవి. తినోకోడు మంచినీటి కొరత మిక్కుటంగా ఉన్నది.

విదేశాంగ కార్యదర్శితో కెనడా హైకమిషనర్ చర్చలు

న్యూఢిల్లీ, మే 26 (యు ఎన్ ఐ)

ఢిల్లీలోని కెనడా హైకమిషనర్ రోవాల్డ్ మిచ్నర్ నిన్న విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ టి కె కపూర్‌ను కలుసుకొన్నప్పుడు వియత్నామ్, లావోస్ లలో అంతర్జాతీయ పర్యవేక్షక సంఘాల పనిగురించి చర్చించారు.

ఇండియా ఈ కెనడు పర్యవేక్షక సంఘాల అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్నది. కెనడా పోలెండ్ ఈ సంఘాలలో సభ్యదేశాలు.

కాశ్మీర్ హైకోర్టులో బక్షీరిట్ కొట్టివేత

శ్రీనగర్ మే 26 పి టి ఐ

బక్షీగులామ్ మహమ్మద్‌కు వ్యతిరేకంగా వచ్చిన ఆరోపణల పై విచారణ జరపడానికి నియామకమైన రాజగోపాల అయ్యంగార్ కమిషన్ కాలపరిమితిని వచ్చే నెలాఖరు వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు జమ్మూ కాశ్మీర్ హైకోర్టు పూర్ణ పీఠం లో సవాలు చేయబడింది.

కాశ్మీర్ మాజీ ప్రధాని బక్షీగులామ్ మహమ్మద్ లిబర్టేటర్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు శ్రీ మదన్‌లాల్ ఆధ్వర్యంలో అరెస్టు చేసి పూంచ్ జిల్లాలో నిర్బంధించారు.

47 మంది మిజో విద్రోహుల అరెస్టు

అగర్తలా, మే 26 (యు.ఎన్.ఐ)

గత కొద్ది రోజులలో 47 మంది మిజో తిరుగుబాటుదార్లను అరెస్టు చేశారు. త్రిపుర మిజో కొండల వరిహద్దు ప్రాంతంలో ఈ అరెస్టులు జరిగాయి. మిజో కొండలలోకి పారిపోవడానికి వారు ప్రయత్నించారని తెలుస్తున్నది.

హజారిబాగ్ జిల్లాలో వడదెబ్బవల్ల నలుగురి మరణం

హజారిబాగ్, మే 26 (పిటిఐ)

హజారిబాగ్ జిల్లాలోని హజారిబాగ్ పట్టణంలో ఇద్దరు రామ్‌గఢ్ లో ఒకరు పట్టణాలలో ఒక్కొక్కరు మొత్తం నలుగురు వ్యక్తులు వడదెబ్బ తగిలి మరణించినట్లు నిన్న ఇక్కడ అధికారికంగా తెలిసినది. 15 రోజులుగా ఈ జిల్లాలో తీవ్రవడగాడ్పులు వీస్తున్నాయి.

ఖమ్మంనుండి వీణవంక గ్రామానికి ఎక్స్‌ప్రెస్ బస్సు

వీణవంక మే 26

ఆర్. టి. సి సంస్థ ఈనెల 28 నుండి ఖమ్మం-వీణవంక మధ్య ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసును నిర్వహిస్తున్నట్లు పేర్కొంటూ వీణవంక పంచాయితీ అధ్యక్షుడు శ్రీ మల్లారెడ్డి ఒక ప్రకటన చేశారు. వీణవంక గ్రామంవారు ఎక్స్‌ప్రెస్ బస్సులను నడుపుతున్నందుకు ఆయన రోడ్ రవాణా కార్పొరేషన్ అధికారులకు కృతజ్ఞత తెలిపారు. ఈ బస్సు ఉదయం 8 గంటలకు ఖమ్మంలో బయలుదేరి 10-30 గంటలకు వీణవంకకు వస్తుందని తిరిగి 11 గంటలకు వీణవంక నుండి బయలుదేరి పాయంత్రం 5 గంటలకు ఖమ్మం చేరుతుందని శ్రీ మల్లారెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొనవలసిందని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

విడిపోతున్న ఉచ్చు

పూనా మే 26 యు.ఎన్.ఐ

"రోజులు గడుస్తున్నకొద్దీ నేను తిరిగిపోకుండా ప్రాణత్యాగం చేసే అవకాశాలు నన్ను గిల్లుతున్నాయి" అని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నిన్న ఇక్కడ అన్నారు.

కొండేళ్ళలో ఆహార సమస్యను పరిష్కరించలేనందుకు పక్షంలో తిరిగిపోకుండా ఉండడం ద్వారా ఆత్మహత్య చేసుకుంటానని లోగడ శ్రీ నాయక్ ప్రకటించి ఉన్నారు.

గత కొన్నిరోజులుగా పరిస్థితులలో వచ్చిన మార్పులనుబట్టిచూస్తే తాను ప్రాణం దక్కించుకునే అవకాశాలు కనపడుతున్నాయని ఆయన అన్నారు. ప్రధానమంత్రి హోదాలో బహిరంగ సభలో మాట్లాడుతూ నాయక్ అలా అన్నారు.

ఫ్రాన్స్‌నుండి కోటి ఫ్రాంకుల రుణం

పారిస్, మే 26 (రాయిటర్)

ప్రస్తుతపు ఆహార కొరత పరిస్థితులను ఎదుర్కోవడానికై భారతదేశానికి ఫ్రాన్స్ కోటి ఫ్రాంకులు రుణంగా ఇవ్వనున్నదని ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

ఆకాశవాణి

శనివారం 28-5-1966

హైదరాబాద్-ఎ

406.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని (విజయవాడనుండి కిలే) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మా కిసాన్ వాణి 6-50 వాద్యగోష్ఠి, లయ విన్యాసములు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత కచేరి (విజయవాడనుండి కిలే) 7-45 సుగమసంగీత 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 విజయవాడవలె 9-00 వాతావరణమూచన, ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమము 1-00 తరుణ భారతి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రపథ్ పై 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన సుగమసంగీత 2-10 చహాల్ పహాల్ 2-20 ఉర్దూలో కార్యక్రమము 3-00 కన్నడ శ్రోతలకు 3-15 మరాఠీ శ్రోతలకు 3-30 బాలానందం 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-30 స్థానిక ప్రకటనలు 6-35 విజయవాడ వలె 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ (హైదరాబాద్ కడపటి మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 7-30 పుస్తక సమీక్ష (పంజాబీ) 7-45 దేశభక్తి పాత్రలు పాటిక 8-00 ఆదర్శ భారత్ పేద్రష్ట్ పెహలా ప్రవచనం (హిందీ) 8-10 పరిచయపుష్పం 8-20 ప్రవచనం (ఉర్దూ) 8-40 మోగుబాయ్ కుర్డీకర్ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి కిలే) 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 వాతావరణ సూచన, అనగణమన ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

కడప

388.8 మీ (900 కిలోహెర్జ్)

సా॥ 5-30 నుండి రా॥ 10-35 వరకు శనివారములు మాత్రము

సా॥ 5-30 నుండి రా॥ 11-05 వరకు

విశాఖపట్నం

332.6 మీ (930 కిలోహెర్జ్)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

89.4ఎ మీ (3355 కిలోహెర్జ్)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ 5-00 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలో హెర్జ్)

8-00 హైదరాబాద్ ఎ వలె 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్జ్)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 గానమధుర 2-20 లలిత సంగీతం 2-30 మంజా బలరామశర్మ; వేణువు 3-30 హైదరాబాద్ వలె 4-00 ప్రసార సమాప్తి.

(60.12 మీ 4990 కిలోహెర్జ్)

సా॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 8-20 నుండి సంగీతం 9-30 హైదరాబాద్ ఎ వలె 11-05 వాతావరణ సూచన, అనగణమన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ 840 కిలోహెర్జ్)

ఉ 6-30 వందేమాతరం, కులదయం ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మా కిసాన్ వాణి 6-50 వాద్య సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత కచేరి (సినియర్లకు) 7-30 పాలవెల్లి పిల్లల కార్యక్రమము 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 పోలేటి వెంకటేశ్వర్లు 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమము (హైదరాబాద్ నుండి కిలే) 1-00 తరుణభారతి (హైదరాబాద్ నుండి కిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం. పద్యపఠనం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్యబృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశం 6-30 వ్యావసాయిక విషయాలు (హైదరాబాద్ నుండి కిలే) 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష: హైదరాబాద్ నుండి కిలే) 7-25 ముఖ్య ప్రకటనలు. 7-30 పుస్తక సమీక్ష (హైదరాబాద్ నుండి కిలే) 7-45 నాటిక (హైదరాబాద్ నుండి కిలే) 8-00 కల్పలత-శ్రోతలు కోరిన పాటలు 8-40 లలిత సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండికిలే) 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 ప్రసార సమాప్తి, అనగణమన.

ఇండియాకు సమష్టి అణ్వస్త్రరక్షణకల్పనకు బ్రిటన్ ఆతృత

లండన్, మే 26 (రాయిటర్)

ఇండియాతోపాటు అణ్వస్త్రాలు లేని ఇతర రాజ్యాలన్నిటికీ అణురాజ్యాలన్నీ కలిసి సమష్టిగా ఒక గ్యారంటీ లాంటిది అవ్వాలని బ్రిటన్ ప్రభుత్వం ఆశిస్తున్నదని ప్రధాని హెరాల్డ్ విల్సన్ నిన్న కామన్స్ సభలో చెప్పారు.

అణ్వస్త్రాలనుండి ఇండియాకు రక్షణ కల్పించాలన్న ప్రతిపాదన ఎంతవరకు అభివృద్ధిపొందించినదో తెల్పాలనికామన్స్ సభలో ఒక సభ్యుడుప్రశ్నించగా విల్సన్ ఈ విషయంపై ఇంకా దీనితో సంబంధంగల ఇతరవిషయాలపై 18 రాజ్యాల నిరాయుధీకరణ సభలో పరిశీలనలు జరుగుతున్నాయని అన్నారు.

కామన్వెల్తు దేశాలకు బ్రిటన్ సహాయావకాశాలు సన్నగిలే సూచన

లండన్, మే 26 (రాయిటర్)

ఆర్థికంగా బ్రిటన్ ఎటూమెలలేని స్థితిలో ఉన్న కారణంగా కామన్వెల్తు దేశాలకు కొత్తగా బ్రిటన్ సహాయంఅందజేయజాలదనీ, ఈ పరిస్థితి కొంత కాలమైనాఉంటుందనీ నేడు వెలువడినశ్వేతపత్రికనివేదిక ద్వారా తెలుస్తున్నది.

అయితే కామన్ వెల్తు దేశాల అభివృద్ధి కార్పొరేషన్ ప్రమేయంచేసిన 50 లక్షల స్టెర్లింగ్ పౌండ్ల మొత్తము. [illegible] నుండి లభించి చేసుకున్న మొత్తమూకలిపి ప్రస్తుత బాధ్యతల మేరకు ఇవ్వవచ్చునని ఆ నివేదికలో పేర్కొన్నారు.

ఉద్యమ నిర్వహణకు బెంగాల్ వామపక్ష సంఘటన నిర్ణయం

కలకత్తా మే 26 (యు. ఎన్. ఐ)

ఆహార ధాన్యాల పరపరా కార్యక్రమాన్ని ప్రభుత్వం సక్రమంగా నిర్వహించేట్లుగా ఒత్తిడి తెచ్చే నిమిత్తం త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం కొనసాగించాలని పశ్చిమబెంగాల్ వామపక్ష ఐక్య సంఘటన నిర్ణయించింది.

ఈ ఉద్యమంవల్లకూడా పని జరగకపోతే జూలైలో ప్రత్యక్ష చర్యకు తలపడడానికి ఈ సంఘటన మరో ప్రక్కన సన్నాహాలు చేస్తున్నది.

కైరో- బెల్‌గ్రేడ్‌లలో చర్చలకు మంత్రి దినేశ్ సింగ్ పయనం

కైరో, మే 26 (రాయిటర్)

ఇండియా, యుగోస్లావియా, ఐక్య అరబ్ రిపబ్లిక్ -మూడుదేశాల శిఖరాగ్ర సభ ఏర్పాటుపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వ్రాసిన లేఖను భారతవిదేశాంగ శాఖ స్టేటుమంత్రి శ్రీ దినేశ్ సింగ్ కొనివస్తున్నారని అల్ అహ్రామ్ పత్రికా నేడు ఒక వార్త ప్రచురించింది.

యుగోస్లావియాలో టిటోతో సమావేశమైన అనంతరం వచ్చేనెల 4వ తేదీన అయన ఇక్కడకు రానున్నారు.

ఈ శిఖరాగ్ర సభను ఎక్కడ ఎప్పుడు ఏర్పాటు చేయాలనే విషయంపై అయన చర్చలు జరపగలరని తెలుస్తున్నది.

ఖనిజం నిల్వల సర్వేకి అమెరికా నుండి 1.7 కోట్ల రుణం

ఒప్పందంపై ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ. మే 26 (యు.ఎన్.ఐ)

దేశ వ్యాప్తంగా ఖనిజం నిల్వలకై సర్వే ఉపకరణానికిగాను అమెరికా ఇండియాకు కోటి 70 లక్షల రూపాయల రుణం ఇచ్చినది. ఈ రుణం ఒప్పందంపై ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ భూతలింగం అమెరికా రాయబార చార్జ్ డి అఫేర్స్ జేమ్స్ వాట్సన్ సంతకాలు చేసారు.

ఆంధ్రప్రదేశ్‌లోని కడప ప్రాంతంలోను, రాజస్థాన్,